తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
13 జనవరి 2025
పేజీలు : 08
Follow :

### క్రీడలతో పాటు వ్యక్తిత్వ వికాసం కోసం
## యువత నడుంబిగించాలి

**పట్టణ సబ్ ఇనె స్పెక్టర్ కాశినాథ్**



**జహీరాబాద్, జనవరి 12,(జనంసాక్షి):** యువత క్రీడలతో పాటు వ్యక్తిత్వ వికాసం కోసం నడుంబిగించాలని జహీరాబాద్ సబ్ ఇన్స్ పెక్టర్ సిహెచ్ కాశినాథ్ అన్నారు. ఆదివారం నాడు పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో జరుగుతున్న ఖిజర్ యపై గోల్డ్ కప్ సేమి ఫైనల్. 2కి పట్టణ సబ్ ఇన్స్ పెక్టర్ కాశినాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారి చేతుల మీదుగా అల్ రౌండర్ అభిషేక్ ఫథక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అంద జేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి నేటి యుగంలో యువత కేవలం స్మార్ట్ ఫోన్లపై యూట్యూబ్లపై ఆధారపడి రకరకాల వ్యసనాలకు గురవుతున్నారు. ఇలాంటి తరుణంలో జహీరాబాద్ పట్టణంలో ఇంత పెద్ద మొత్తంలో టోర్నమెంట్లు ఏర్పాటు చేసి దేశంలోనే నలుమూలల నుండి క్రీడాకారులను తీసుకువచ్చే జహీరాబాద్ ప్రాంత వాసులకు పిల్లల పట్ల ఆసక్తి పెంచేందుకు కృషి చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు. ఎవరైతే క్రీడలను ఆసక్తిగా తిలకించి ఆడుతారో వారు ఎంతవరకాలుగా దృఢంగా ఉంటారని అన్నారు. మిగతా 9లో..



### సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే
## కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి
- ఒక్కరోజే 19 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**శివ్వంపేట, జనవరి 12, (జనంసాక్షి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడి అవినీతితో వారి పాలన కొనసాగించి, రాష్ట్ర ఖజానా గుల్ల చేసి 7లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపిన ఈ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కడుపు కట్టుకొని పనిచేస్తూ, అభివృద్ధి, సంక్షేమ పథ కాలను ప్రతి ఇంటింటీ అందజేస్తుందని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డిలు అన్నారు. ఆది వారం పీఎసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తాతో కలిసి మండలంలోని పలు గ్రామాలలోని సుడి గాలి పర్యటన చేపట్టి లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన 29 లబ్ధిదారులకు, 19 లక్షల పైచిలుకు రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారు ఇంటింటికి తిరి గి అందజేశారు. ఈసందర్బంగా సుహాసిని రెడ్డి, రాజిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. సంక్రాంతి పండగ తర్వాత మరిన్ని హామీలు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ప్రజల ముఖాలలో ఆనం దాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతకు ముందు శివ్వంపేటలో రాజి రెడ్డి, సుహాసిని రెడ్డికి నవీన్ గుప్త తన అనుచరులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉమాలక్ష్మీకాంతారావు, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, వారాల గణేష్, వంజరి గౌరీశంకర్, బానూరి నార గౌడ్, గడ్డమీది కృష్ణగౌడ్, గోమారం వెంకట్ రెడ్డి, బండారి గంగాధర్, గడ్డం రాజు, భవన్న గారి శ్రీనివాస్, కములయ్య వెంకటేష్, ఆచారి, ప్రభులింగం, మైనార్టీ నాయకులు షేక్ అలీ, ఒర్రె మహేష్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత,
## కేసు నమోదు

- పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్



**గద్వాల నడిగడ్డ, జనవరి 12, (జనంసాక్షి):** అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకోవడంతో పాటు డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్టు గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ తెలిపారు. గద్వాల మండల పరిధిలోని గొనుపాడు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా గద్వాల పట్టణంలోని నవరంగ్ థియేటర్ వైపుకు ఇసుకను తరలించేందుకు వస్తుండగా సుంకులమ్మ మెట్టు సమీపంలో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకోవడం జరిగిందని,దీంతో డ్రైవర్ మద్దిలేటి, యజమాని కర్రెప్పలపై కేసు నమోదు చేయడంతో పాటు ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.



### ధర్మ రక్షణ సమ సమాజ
## నిర్మాణమే సంఘ్ లక్ష్యం

- ఆర్ఎస్ఎస్ ప్రాంత సహా వ్యవస్థ ప్రముఖ గంట తిర్మల్ జీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 12, (జనంసాక్షి):**సమాజంలో సనాతన ధర్మ రక్షణ సమ సమాజ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని సంఘ్ ప్రాంతీయ సహా వ్యవస్థ ప్రముఖ్ గంట తీర్మల్ జీ అన్నారు. ఆదివారం నారాయణపేట మండలం జాజాపూర్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉప మండల వార్షికోత్సవ పతసంచల్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న తిర్మాల్ జి మాట్లాడుతు హైందవ ధర్మం అనాదిగా ఆతు పొట్లు ఎదుర్కొంటూ అతీత శక్తిగా నిలు స్తున్నది అన్నారు. ఈకాలంలో కొన్ని స్వార్ధ శక్తుల వల్ల సనాతన ధర్మం పై విపరీత దాడులు జరుగుతున్నాయని అన్నారు. సనాతన ధర్మం లే కుంటే మనిషి మనుగడ కే ముప్పు అని అన్నారు. దానిని పరిరక్షించేం దుకు ఆర్ఎస్ఎస్ కృత నిశ్చయంతో పని చేస్తున్నదన్నారు. ప్రతి ఒక్కరూ సనాతన ధర్మం పరిరక్షణ కోసం మిగతా 9లో..

# జర్నలిస్ట్‌ల సంక్షేమమే ఐజేయు లక్ష్యం

◆ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు



ఖిల్లా ఘనపురం, 12 జనవరి, (జనంసాక్షి): ఖిల్లా ఘనపురం జర్నలిస్ట్‌ల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే ఏకైక యూనియన్ టీయూడబ్ల్యు జె ఐజేయూ అని జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి డి మాధవరావు అన్నారు. ఐజేయు రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్ పిలుపుమేరకు ఆదివారం నాడు మండల కేంద్రంలోని ఎంఈఓ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు, కార్యక్రమానికి జిల్లామాజీ ప్రధాన కార్యదర్శి డి. మాధవ రావు మండల ఇంచార్జ్‌లు కె. రాజేందర్, వెంకట్ గౌడ్, విజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే వనపర్తి జిల్లాలో అత్యంత పటిష్టమైన, బలమైన సభ్యుల గల యూనియన్ ఐజేయు ఉందన్నారు. జర్నలిస్ట్‌ల కోసం నిరంతరం కృషి చేసే నాయకత్వం వనపర్తి జిల్లా ఉన్నదన్నారు. గత10 సంవత్సరాలుగా జిల్లాలో ఎన్నో కార్యక్రమాలకు వనపర్తి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. యూనియన్ కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తారో, వారికి యూనియన్‌లో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఖిల్లా ఘనపురం మండలంలో ఓకేమాట ఒకే యూనియన్ అన్న పట్టుదలతో మార్గదర్శకంగా నిలిచారన్నారు. మండలంలోని జర్నలిస్టులంతా ఐక్యతతో యూనియన్ సభ్యత్వాన్ని జిల్లా నాయకుల చేతుల మీదా స్వీకరించారు. అనంతరం మండల కమిటీ ఎన్నికను జిల్లా నాయకుల పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖిల్లా ఘణపురం మండల అధ్యక్షులుగా ఏ, కృష్ణయ్య (సాక్షి), ఉపాధ్యక్షులుగా టీ.యాదయ్య (ఈనాడు), ప్రధాన కార్యదర్శిగా ఏ.సత్యనారాయణ (వెలుగు), కార్యదర్శిగా డి.విజయ్ (జనంసాక్షి), కోశాధికారిగా కే.శాంత కుమార్ (ఆంధ్రజ్యోతి) గౌరవ సలహా దారులు కే.సాయిలు (వార్త), కే. బాలరాజు (నమస్తేతెలంగాణ)ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నూతన కమిటీ సభ్యులను శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. మండల రిపోర్ట ర్‌లు పాల్గొన్నారు.

## యువత క్రీడ రంగాల్లో రాణించాలి

• జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



ఉర్కొండ, జనవరి 12, (జనంసాక్షి): మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన ఆర్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రోత్సాహం చేసే విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, యువతరానికి క్రీడ అనేది తప్పకుండా అలవర్చుకోవాలి అని వాటి వల్ల మనోధైర్యం యువతకు ఏర్పడుతుంది అని యువకులను ఉత్తేజ పరుస్తూ మాట్లాడరు. ఆర్‌పిఎల్ మేనేజ్‌మెంట్‌కి క్రీడల అవసరాలకు 10.వేల ఆర్థిక ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ గోపాల్ గుప్తా, ఒర్సు ఆంజనేయులు, మండల బీజేపీ అధ్యక్షులు రాజేందర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, సుజ్జీవన్ రెడ్డి, బ్రహ్మచారి, శివశంకర్, జంగయ్య, మనీష్ నారాయణ, అశోక్ రెడ్డి, వెంకటేష్ తదితరులు గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# వివేకానందుడి స్ఫూర్తితో ముందుకు సాగాలి





నాగర్ కర్నూల్, ఆర్సీ, జనవరి 12, (జనంసాక్షి): దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి యువతకు మార్గదర్శిగా నిలిచిన స్వామి వివేకానందుడి బాటలో ముందుకు సాగుతూ, ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో రాణించాలని వాసవి క్లబ్ అధ్యక్షులు అర్థం సాయి కృష్ణ, వనిత క్లబ్ అధ్యక్షురాలు అర్థం లలిత అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిని జాగృతం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయన అనేక సందర్భాలలో మనిషి ఏ విధంగా రాణించాలో స్పష్టం చేశారని ప్రతి ఒక్కరూ బలహీనులుగా భావిస్తే ఓటమి చెందుతారని బలవంతునిగా భావిస్తే విజయం సాధించవచ్చు అని నిరూపించారని అన్నారు. సంస్కృతి సాంప్రదాయాలను ఇతర దేశాలకు చాటడంతో పాటు భారతీయ స్త్రీల విశిష్టతను విశ్వమానవాళికి చాటారని అన్నారు మహిళలకు విద్య లేకపోవడం వల్ల వెనుకబడి పోతున్నారని గుర్తించి మహిళా విద్య కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు డివి నారాయణ, కొట్ర బాలాజీ హేమా రాణి, బాదం శివకుమార్, క్లబ్ కార్యదర్శి గుంత లక్ష్మి శేఖర్, కోశాధికారి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ప్రసిద్ధిగాంచిన హిందూ యోగి

• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 12, (జనంసాక్షి): స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాల్లో యువజన క్రీడల నిర్వహణశాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా అధికారులు మరియు జిల్లా యువజన నాయకులతో జిల్లా కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి అందరికీ శుభా కాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి అని ఇతని పూర్వ నామం నరేంద్రనాథ్ దత్తా రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు అన్నారు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలోనే ఒక ప్రముఖ వ్యక్తి. అతిపిన్న వయస్సులోనే రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు నేటి యువతరం వారి భావనలు ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ముందు ఉంటున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల అధికారి నాగరాజు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు





వనపర్తి, జనవరి 12, (జనంసాక్షి): మకర సంక్రాంతిని పురస్కరించుకొని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి ఆదివారం తన నివాసంలో మాట్లాడారు. సంక్రాంతి పండుగకు పంటలు వచ్చి రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుందని అన్నారు. రైతులతో పాటుగా వ్యవసాయానికి అనుబంధంగా పని చేసే వృత్తిదారులు కూడా ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకుంటారని, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని శ్రామిక జీవన సౌందర్యానికి ప్రతీకగా నిలుస్తారని వెల్లడించారు. కాగా మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి కూడా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ స్ఫూర్తితో అందరు కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ మున్సిపల్ చైర్మెన్ ,పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పలుస రమేశ్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు పెండెం నాగన్న యాదవ్, బండారు కృష్ణ, నాయకులు గంధం పరంజ్యోతి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, ఉన్గంల తిరుమల్,జాత్రు నాయక్,డాక్టర్ ద్యానియల్, స్టార్ రహీమ్, సూర్యవంశపు గిరి,చిట్యాల రాము, జోహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మనిషి ప్రాణాలు చాలా విలువైనవి

• పోలీసులకు జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ
• జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి
• కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి



కల్వకుర్తి, జనవరి 12, (జనంసాక్షి): జీవితం అనేది గొప్ప వరం దేవుడిచ్చిన పెద్ద అదృష్టం మళ్ళీ మళ్ళీ రాని అవకాశం ప్రాణాలు చాలా విలువైనవి కాబట్టి రోడ్డు ప్రయాణంలో హెల్మెట్ ధరించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి సమకూర్చిన హెల్మెట్లును పోలీసులకు, పాత్రికేయులకు, వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి, ఎస్సై మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితం చాలా గొప్పదని మనిషి ప్రాణాలు అన్నిటికంటే ముఖ్యమని అందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రాణాలు కాపాడుకోవాలని కుటుంబ సభ్యులకు విషాదం మిగిల్చవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, పోలీసులు, స్థానిక బిజెపి నాయకులు బిజెపి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యాంకిలో స్వామి వివేకానంద జయంతి సంబరాలు



నర్వ, జనవరి 12, (జనంసాక్షి): నర్వ మండల పరిధిలో యాంకి గ్రామంలో నిన్న యువతకు స్ఫూర్తి ప్రదాత అపార మేధావి భారత ఖ్యాతిని విశ్వమంతా వ్యాప్తింప జేసినా మహనీయుడు, నవ భారత నిర్మాణం కోసం తపించిన స్వామి వివేకానంద. జయంతి సందర్భంగా యాంకి గ్రామంలో పెద్దలు చిన్నలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించిన అయిజ అఖిలపక్షం



**అయిజ, జనవరి 12, (జనంసాక్షి):** అయిజ మున్సిపాలిటీ పరిధిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పుష్పగుచ్చాలు పెట్టి ఘనంగా నివాళులు అర్పించారు.

## సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు వివేకానంద

- **బిజెపి నాయకులు సంగమేశ్వర్**



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 12, (జనంసాక్షి):** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. సనాతన ధర్మం ప్రపంచానికి ఆ రోజుల్లో హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానంద అప్పటివరకు ప్రపంచానికి మనమేంటో తెలియదు, మన సాంప్రదాయాలు సంస్కృతులు సనాతన ధర్మం గురించి వివేకానందుడు హిందూ ధర్మం గురించి ప్రపంచానికి సాటి చంపిన మహానీయుడని. ఈ సందర్భంగా వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఘన నివాళులర్పించారు. వివేకా నందుని జయంతి ఉత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరికి సంఘమిత్ర యువజన సంఘం అధ్యక్షులు బిట్ల అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి బి.సంజీవరావు, మాజీ ఉపసర్పంచ్‌లు నింగోళ్ల చెన్నయ్య, చౌరిగారి చిన్న రాములు, చౌరిగారి ఆంజనేయులు, చౌరిగారి లక్ష్మి నర్సిములు, సంఘమిత్ర యువజన పాల్వంచ రాజేందర్ గౌడ్, సార భూమేష్, చౌరిగారి సాయికుమార్, చౌరిగారి భాస్కర్, చౌరిగారి సంతోష్, బొజ్జ సంపత్, పాండ్ర రాము, తమ్మలి నవీన్, తమ్మలి సంతోష్, కమ్మరి హరీష్, వర్కల చంద్రశేఖర్, డొంకన మల్లేశం, సిరి మామిడి కావేశ్వరాచారి, ముత్యం రఘు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానందుని 162వ జయంతి వేడుకలు



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 12, (జనంసాక్షి):** మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పిఆర్‌టియు టిఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకనంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిఆర్‌టియుటిఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణ మాట్లాడుతూ. స్వామి వివేకనంద యువత కు స్ఫూర్తి ప్రదాత, అని దేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద గారి జయంతి సందర్భముగా ఆయనతో విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వివేకానందుని జీవితం యువత ఆదర్శంగా తీసుకొని దేశ ఔన్నత్యాన్ని, పెంపొందించాలని మరియు ఆయన చెప్పిన మాటలు ముఖ్యంగా విద్యార్థి దశనుండే అమలు చేయాలని ఆయన కార్యక్రమను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యల్.మల్లారెడ్డి, రాష్ట్ర, జిల్లా బాధ్యులు తాళ్ళ శ్రీనివాస్, శ్రీహరి, సంగమేశ్వర్, శ్రీనివాస్ రాజు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**క్రిష్ణ, జనవరి 12, (జనంసాక్షి):** మండలం కున్సీ గ్రామ పంచాయతీ దగ్గర అఖిల పక్షం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడిన మాజీ ఉపసర్పంచ్ నల్లె నర్సప్ప స్వామి వివేకానంద 1863 జనవరి 12న కల్కత్తలో విశ్వనాత దత్త, భువనేశ్వరి దంపతులకు జన్మించి ఉన్నత విద్యనభ్యశించిన కూడ ఆంగ్ల యుల పాలనలో మగ్గుతున్న అజ్ఞానపు భారత దేశం ప్రజలను చైతన్యం చేయాలనీ స్వామి రామ కృష్ణ పరమ హంస ద్వారా సన్యాసం తీసుకోని వారి జీవితాన్ని దేశానికి అంకితం చేసి దేశ సంస్కృతి సంప్రదాయలను ప్రజలకీ వివరించి ప్రారంచానికే మన దేశ గొప్పతనాన్ని వివరించారు. ఆ రోజుల్లో ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కల్గిన యువకులు 100 మంది నాకు చేయూతను ఇస్తే దేశ భవిష్యత్ మారుస్తానని చెప్పారన్నారు. వివేకానంద యువ తేజస్సుకు ఆకర్సితులైన ఒక యువ మహిళా నిన్ను పెళ్లి చేసుకొని నీలాంటి బిడ్డకు జన్మ నియ్యాలని ఉంది అని చెప్పితే నన్ను పెళ్లి చేసుకొని నాతో శంభోగం చేసి బిడ్డని కానాలంటే ఒక సంవత్సర కాలం వేచి చూడాలి అంత దాక ఎందుకు అమ్మ ఇప్పుడే నన్ను ని బిడ్డగా స్వీకరించు అన్నాడు. అలాంటి గొప్ప మహానుభావుని ఆదర్శంగా తీసుకోని వారి అడుగుజాడల్లో యువకులు నడుచుకోవాలన్నారు. అదేవిదంగా యువ నాయకుడు మ్యాకలి భీమ్ మాట్లాడుతూ ఇవకులు చెడు రుగ్మతలకు బానిసలు కాకుండా ఉత్తమ సమసమాజ నిర్మానికి బాటలు వేయాలన్నరు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సిద్దప్ప మాస్టర్, రాంచందర్ మాస్టర్, రుద్రప్ప సౌకరి, పిట్టల చంద్రశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, బిఆర్ఎస్ నాయకులు మ్యాకలి మహాదేవ్, కాంగ్రెస్ నాయకులు నల్లె శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బాలరాజ్, జెగ్గిలి హన్మంతు, నల్లె సైబన్న, పిట్టల ధర్మరాయ, జనార్ధన్ గౌడ్, సుగురప్ప సౌకరి, మహాదేవప్ప, శరణగౌడ, కుర్వ రాజు, ఉప్పరి శరణప్ప, కట్ల మహాదేవ్, బుగ్గొజీ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జీవితం అందరికి ఆదర్శం

- **కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి**



**ఖిల్లా ఘనపురం, 12 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం వివేకానంద స్వామి జయంతి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత దేశ వాళీలు ఆయనను అనుసరించే వ్యక్తులు మేధావులు స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాయిచరణ్ రెడ్డి ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. మాట్లాడుతూ వివేకానంద జీవిత చరిత్రను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పట్టుదల అంకితభావంతో సమాజంలో ప్రజలందరి తోటి మమేకమై యువత ఉండాలని స్వామి ఉవేకానంద జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు చదవాలి అని అయినా జీవితంలో జరిగిన సంఘటనలను ప్రతి ఒక్క యూవత తెలుసుకొని దేశానికి మంచి చేసే విదంగా మారాలని అన్నారు. సమాజంలో సేవాభావంతో అందరికి అందుబాటులో ఉంటూ మంచే జ్ఞానాన్ని పొందుప రిచేటందుకు యువత సిద్ధంగా ఉండాలని వివేకానంద స్వామి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరును సంపాదించి భారతదేశం గర్వించదగ్గ మహనీయులు మహా నుభావులు అయ్యురు స్వామి వివేకానంద ఆయన శాంతి యుత ధర్మ బాటలో అందరం నడుద్దాం అబద్దాలని పక్కన పెడదాం వ్యక్తిత్వ వికాసంలో జ్ఞానాన్ని పెంచుకొని అందరికు ఆదర్శంగా ఉండాలని సాయి చరణ్ రెడ్డి అన్నారు.



## రంగంపేటలో ఘనంగా వివేకానంద జయంతి

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 12, (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కొల్చారం మండలం బిజెపి శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం ఘనంగా జరుపుకోబడింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఘనపురం హరీష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పల్లె రవికాంత్, ఎస్టి మోర్చా అధ్యక్షులు ఫూల్ సింగ్, రంగంపేట బూత్ అధ్యక్షులు గంగరాజు, బొద్దుల సాయి, ఏనుగండ్ల బూత్ అధ్యక్షులు మంగళ్ లింగం, సంగాయిపేట బూత్ అధ్యక్షులు ఆకుల ఆంజనేయులు, అలాగే మండల సీనియర్ నాయకులు గిరి, వెంకట్, వడ్ల భాను చారి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

- **ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు**
- **ముఖ్యఅతిథిగా హాజరైన ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి**



**ఉర్కొండ, జనవరి 12, (జనంసాక్షి):** వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఎదగాలని బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్‌కర్నూల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఊరుకొండ మండల కేంద్రంలో నవభారతి అసోసియేషన్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం వేడుకలకు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద చికాగో ప్రసంగంలోని అంశాలను ఆయన ప్రస్తావించారు. సోదరి నివేదిత సహా వేలాది మంది పాశ్చాత్యులను స్వామి వివేకానంద ప్రభావితులను చేశారని చెప్పారు. బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్, మహాత్మాగాంధీ, శ్రీఅరబిందో సహా అనేక మంది స్వాతంత్ర్య వీరులకు స్వామి వివేకానంద స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. స్వామి వివేకానంద చికాగో వెళ్లే ముందు 1893 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో వారం రోజుల పాటు పర్యటించారని చెప్పారు. ఫిబ్రవరి 10 నుంచి 17 వరకూ భాగ్యనగరంలో పర్యటించిన స్వామి వివేకానంద ఫిబ్రవరి 13న సికింద్రాబాద్ మెహబూబ్ కాలేజీలో మై మిషన్ టు ద వెస్ట్ అనే అంశంపై ప్రసంగించారని చెప్పారు. పవిత్రత, సహనం, పట్టుదల, ప్రేమతో విజయం సాధించవచ్చన్న స్వామి వివేకానంద బోధనలు నిరంతరం గుర్తు చేసుకోవాలన్నారు. మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు పరమత సహనం ప్రాధాన్యతను తెలియజేస్తాయని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ప్రసంగించిన ఉపాధ్యాయులు వివేకానందుడి జీవితంలో జరిగిన సరదా ఘటనలను, స్ఫూర్తిదాయక విశేషాలను వివరించారు.పండ్లను పంపిణీ చేశారు. బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు కలీం పాషా, వెంకట్ రెడ్డి, రమేష్ నాయక్, మహిపాల్ రెడ్డి, స్థానిక పోలీస్ సిబ్బంది, బ్రహ్మచారి, సందీప్ కుమార్, కొమ్ము శీను, గోపీ, మల్లేష్, సురేష్, పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దారుఢ్యంతో.. స్నేహభావం పెంపొందుతుంది

- కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్





మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 12, (జనంసాక్షి): క్రీడలతో శారీరక దారుఢ్యం... స్నేహభావం పెంపొందుతుందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల మల్లేశం గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం వ్యాపార కేంద్రమైన రంగంపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గ్రౌండ్ లో కీర్తిశేషులు మద్దెల దశరథం జ్ఞాపకార్థం రంగంపేట ప్రీమియర్ లీగ్-4 పోటీలను ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలో 10 జట్లు పాల్గొనడం అంటే 100 మంది క్రీడాకారులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు మద్దెల దశరథం జ్ఞాపకార్థం బహుమతులను అందజేస్తున్న ఆయన కుమారులు మద్దెల నవీన్, ప్రవీణ్ లను అభినందించారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో విన్నర్‌కు 20వేల రూపాయలు, రన్నర్‌కు 10000 రూపాయల నగదు బహుమతిని అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొండ కృష్ణ, చందాపురం మధుసూదన్ రెడ్డి, బండి రమేష్, దుర్గేష్ గౌడ్, రవీందర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లిచంద్, సొసైటీ మాజీ చైర్మన్ విపి మల్లేశం, క్రీడా పోటీ నిర్వాహకులు మద్దెల నవీన్, మద్దెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

- కుల మతాలకతీతంగా పోటీలు నిర్వహించడం అభినందనీయం
- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ



వనపర్తి బ్యూరో, జనవరి 12, (జనంసాక్షి): సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగను ప్రజలు జరుపుకుంటారని, సరదాల సంక్రాంతిగా కూడా ఈ పండుగను భావిస్తారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నివాసం ఉంటున్న మహిళలు ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శిరీష, రెండవ బహుమతి కృప, మూడవ బహుమతి జ్ఞానేశ్వరిలకు అందజేశారు. వీరితో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక మహిళకు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. అనంతరం జమీర్ (జమ్ము) అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి.కృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రపంచవ్యాప్తంగా పెద్ద పండుగల జరుపుకుంటారని, పొలాల నుంచి కొత్త ధాన్యం ఇంటికి చేరుకోవడంతో రైతులు ఆనందంగా ఉంటారని చెప్పారు. ప్రకృతిని పూజించడంతోపాటు పశువులను కూడా పూజిస్తారని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రకరకాల ముగ్గులు వేసుకుంటారని, గాలిపటాలు, గొబ్బిళ్ళు, హరిదాసులతో సందడిగా మారుతుందని ఆయన వివరించారు. ఐకమత్యంగా ఉండేందుకు కుల మతాలకతీతంగా ముగ్గుల పోటీలను ఈ కాలనీలో నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. సీనియర్ నేత సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రతి పండుగను కలిసి చేసుకోవాలని, ఐక్యమత్యంగా ఉంటేనే మనకు సగం బలం అని చెప్పారు. కలిసికట్టుగా ఉండి సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. డబుల్ బెడ్రూం కాలనీ పేరును ఆదర్శ్ నగర్ కాలనీగా మార్చాలని కోరారు. జమీర్ మాట్లాడుతూ కాలనీలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని, అందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండేందుకే ఇటువంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతుల సహకరించిన దాతలకు కాలనీవాసుల తరపున ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. మండ్ల రాజు, బలరాం వెంకటేష్, జర్నలిస్ట్ నిరంజన్, గన్నోజు రవికుమార్ చారి, విష్ణుసాగర్, సురేందర్ బాబు, అన్వర్, సాయిలీల, ఖాజా అజ్జు, మోనాచారి, గోపాలకృష్ణ, నరేందర్, వినోద్ చారి, న్యాయ నిర్ణేతలుగా ఏ.లక్ష్మి, బుచ్చమ్మ, సునీత, నారాయణమ్మ, కవిత, రేణుక, పాల్గొన్నారు.

# యువతలో ఆత్మ స్థైర్యాన్ని నింపిన వివేకానందుడు

- యోగాను ప్రపంచ వ్యాప్తం చేసిన మహనీయుడు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి, జనవరి 12, (జనంసాక్షి): స్వామి వివేకానందుడు తన ప్రసంగాల ద్వారా యువతలో ఆత్మ స్థైర్యాన్ని నింపారని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉద్ఘోషించారు. వివేకానందుడి 162వ జయంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో వేడుకలు జరిపారు. కొత్తకోట రోడ్డులో గల స్వామి విగ్రహానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ యువతను చైతన్యపర్చిన సహనశీలి స్వామి వివేకానందుడని కొనియాడారు. భారత పాశ్చాత్య సంస్కృతిని ప్రతిబింబించే యోగాను ప్రపంచ వ్యాప్తంగా పరిచయం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. రామకృష్ణ పరమహంస బోధనలతో పరిపూర్ణ విశ్వాసంతో సమాజములో ఉన్న రుగ్మతలను, మూఢ నమ్మకాలు దూరం చేసి యువతలో ధార్మికతను, మంచి చెడుల గురించి ఆలోచించే కలిగించే ప్రసంగాలు చేశారని గుర్తు చేశారు. విపరీతమైన కోరికలు ఆశలు కలిగిన వారికే దుఃఖం వస్తుందని, దుఃఖం, స్వార్థం లేని సమాజాని నిర్మించడమే లక్ష్యంగా చేసుకొని వర్తన, పరివర్తన దిశగా సమాజాని నడిపాదని వెల్లడించారు. మన సంస్కృతిని, వేదాంతాన్ని భారత్ వెలుపల విశ్వ వ్యాపితం చేసిన గొప్ప మానవతా వాది వివేకానందుడని నిరంజన్ రెడ్డి అభివర్ణించారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని చెడు మార్గాన్ని విడనాడాలని మాజీ మంత్రి యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ మున్సిపల్ చైర్మన్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పలుస రమేశ్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు పెండెం నాగన్న యాదవ్, బండారు కృష్ణ, నాయకులు గంధం పరంజ్యోతి, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం తిరుమల్, జాత్రు నాయక్, డాక్టర్ డ్యానియల్, స్టార్ రహీమ్, సూర్య వంశపు గిరి, చిట్యాల రాము, జోహెబ్ హుస్సేన్, హేమంత ముదిరాజ్, మంద రాము, పి.సురేష్, నాగరాజు, శివ, లక్ష్మణ్, అఖిలేందర్, ముని పాల్గొన్నారు.

# సంఘమిత్ర యువజన సంఘం అధ్యక్షుడిగా అశోక్



మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 12, (జనంసాక్షి): మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని సంఘమిత్ర యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం భవనంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బిట్ల అశోక్ కుమార్, ఉపాధ్యక్షులుగా కమ్మరి భాస్కర్‌చారి, కార్యదర్శిగా పెగుడ ప్రసాద్, సహ కార్యదర్శిగా పాంగ్ర అఖిల్, కోశాధికారులుగా వర్కల్ చంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా పి.రాజేందర్ గౌడ్, టి.సంతోష్, ఎమ్.రఘుకుమార్, టి.అరుణ్, టి.సురేశ్, సీహెచ్ సాయికుమార్లు, ఎస్.రాజు, బొజ్జ సంపత్, ఎస్.భూమేష్, ఏస్.చంద్రశేఖర్, టి.కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బిట్ల అశోక్ మాట్లాడుతూ తనను నూతన అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# శ్రీవారి సేవలో బిజ్వార్ మహిళలు



మక్తల్, జనవరి 12, (జనంసాక్షి): తిరుమల తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా బిజ్వార్ గ్రామానికి చెందిన మహిళలు ఐదు రోజులు తిరుమల శ్రీవారి సేవలో భాగంగా ఉదయం మూడు గంటలు, సాయంత్రం మూడు గంటలు మొత్తం రోజుకు 6 గంటలు శ్రీవారికి సేవ చేశారు. శ్రీవారి సేవకు అవకాశం లభించం చాలా ఆనందం కలిగింది అని అన్నారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి భక్తులకు సేవ చేయడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటి పద్మమ్మ, సునీత, సుందర, జయమ్మ, సత్యమ్మ, నర్మదా, మమత, సుశీలమ్మ, గాల బసిలింగమ్మ, సుజాత, విజయ లక్ష్మీ, మంజుల, గుర్రం సత్యమ్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



మక్తల్, జనవరి 12, (జనంసాక్షి): మక్తల్ పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, గౌరవాధ్యక్షులు జుట్ల హనుమంతు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఇందు సాంస్కృతి సాంప్రదాయాన్ని దేశ నలు దిశల వ్యాప్తి చేశారన్నారు. చికాగో నగరంలో ఏర్పాటుచేసిన సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానంద మాట్లాడుతూ సోదరీ సోదరీమణులారా అని సంబోధిస్తూ తన యొక్క ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆ ప్రసంగానికి విచ్చేసినటువంటి సర్వమతస్తులు కరతాలదనులతో సభ వేదిక దద్దరిల్లిందినారు. నా మతం గొప్పది నా మతము గొప్పది అని అన్ని మత గ్రంథాలు ఒకదానిపైన ఒకటి పెట్టినారు. చివరన కింద ఉన్నటు వంటి భగవద్గీత పుస్తకాన్ని తొలగించినట్లయితే అన్ని మతాలు కింద పడతాయని తెలియజేశారు. హిందూ ధర్మ వ్యాప్తికి సంస్కృతి సంప్రదాయాలను దేశ విదేశాలు నందు ప్రవచనాలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ పాలమూరు జిల్లా సాప్తహిక్ మిలన్ ప్రముక్ పసుపుల భీమేష్, విశ్వహిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, భాస్కర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి మల్లికార్జున్ రావు, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్, పట్టణ ప్రముక్ మూర్తి, గోరక్ష సహ ప్రముక్ అక్షయ్, నవీన్, అంజి, శ్రీనివాసులు, ఏబీవీపీ వంశి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజ్వార్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**మఖ్తల్, జనవరి 12, (జనంసాక్షి):** భారత యువతలో చైతన్యాన్ని రగల్చి సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసి, దేశ ఔన్యత్యాన్ని చాటిన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని బిజ్వార్ ప్రజలు వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మ జాగరణ సమితి జిల్లా నాయకులు దొరోల్ల కృష్ణయ్య, జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా మాట్లాడుతూ నేడు ప్రపంచంలో ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందను ఆదర్శ తీసుకోవడం చాలా హర్షించదగ్గ విషయం అని చెప్పారు. యువత స్వామీజీ చూపిన మార్గంలో ప్రయాణిస్తే గొప్పవారు అవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించుటకు కృషి చేయాలని అన్నారు. దేశ సంస్కృతిని, సాంప్రదాయాలను, ధర్మాన్ని కాపాడుటకు కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద దరిద్ర దేవోభవ అన్నారు. కావున వారి ఆశయాలు నెరవేరాలంటే సమాజంలో ఉన్నటువంటి ప్రతి బీదవారికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా నాయకులు, అధికారులు, ముఖ్యంగా యువత పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజ్వార్ గ్రామస్తులు శివకుమార్, చిన్న నరసింహ, సి రమేష్, కిష్టప్ప, రాజా గౌడ్, గోపాల్ రెడ్డి, తిరుపతి, అశోక్, వెంకటప్ప, కేశవులు, రాములు, వడెప్ప,రాజు, చెన్నప్ప, శ్రీనివాస్, ఆంజనేయులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లాలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





**ఖిల్లా ఘనపురం, 12 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం దగ్గర ఆదివారం బిజెపి పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఎస్‌టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవినాయక్ మాట్లాడుతూ స్వామి వివేకానంద మన సనాతన హిందూ ధర్మం గురించి చికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత మహాసభలో మన ధర్మం గురించి ఉపన్యాసించి సభికులందరు తన్మ యత్వం సంతోషంతో చప్పట్లతో మారు మ్రోగింది. ఆ విధంగా ఆపర మేధావి ఏక సంతాగ్రహి గొప్ప దేశ భక్తుడు అయన యువతకు లే మేలుకో లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించకు, కెరటం నాకు ఆదర్శం పడి లేస్తున్నందుకు ఇలాంటి ఎన్నో సూక్తులు యువతకు చెప్పి ప్రపంచానికి ఆదర్శమూర్తిగా నిలిచారు అని అన్నారు. ఇటీవలే బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా నియమితులైన జి.బుచ్చిబాబు గౌడ్‌ను శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్సులు దశరథ్, గోపాల్ రెడ్డి, మహిళ మోర్చా అధ్యక్షులు ఈదమ్మ, సీనియర్ నాయకులు ఈస్వరయ్య, భూత్ అధ్యక్షులు శంకర్ నాయక్, రామస్వామి, మల్లేష్, శ్రీను, తిరుపతి నాయక్, శివ, లక్ష్మి, యాదమ్మ, మామిడి మాడ మాజీ సర్పంచ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి




**మఖ్తల్, జనవరి 12, (జనంసాక్షి):** కవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి వేడుకలను డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో అలిశెట్టి ప్రభాకర్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కవితా సంచలనం విలక్షణ కవి 39 ఏళ్ల వయస్సులోనే క్షయ వ్యాధితో చనిపోయిన అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి కూడా ఈరోజు కావడం గమనార్హం అన్నారు. తెలుగు సాహిత్యంలో చాలా తక్కువ పదాల ద్వారానే ఎక్కువ అర్థం వచ్చేటట్టుగా కవిత్వం రాసిన వ్యక్తి అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. ఆయన కవిత్వంలో పేదల కష్టాలు, స్త్రీల కన్నీళ్లు, ఉద్యమాల స్థితిగతులు. సామాన్య ప్రజలు సాధక బాధకాలను అద్భుతంగా చిత్రీకరించాడు. అంతేకాకుండా ఆయన గొప్ప చిత్రకారుడు కూడా. జీవితాంతం ప్రజల కోసమే రాసిన అలిశెట్టి ప్రభాకర్, తన కవిత్వాన్ని ఎప్పుడు అమ్ముకుని సొమ్ము చేసుకోలేదు. అవార్డులు, సన్మానాల కోసం, ఎప్పుడూ ఎవరిని దేబిరించలేదు. సమాజంలోని చిన్న సమస్యలతో మొదలుకొని పెద్ద సమస్యల వరకు, ప్రతి దాన్ని తన కవితల్లోకి తీసుకొచ్చాడు. తెలుగు సాహిత్యంలో ఎవరికీ లేని ఒక ప్రత్యేకతను తనకోసం ఏర్పరచుకున్నాడు. అంతేకాకుండా సరిగ్గా ఇదే రోజున 1953 సంవత్సరంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ప్రపంచలోనే గొప్ప యూనివర్సిటీలో ఒకటైన ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ను (డి.లిట్) ప్రధానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, ఉపాధ్యాయులు బండారి నర్సప్ప, టియుసిఐ జిల్లా అధ్యక్షులు కిరణ్, జర్నలిస్టు మద్దిలేటి, యువజన సంఘాల నుంచి, రవి, నాగేష్, అక్షయ్, శ్రీహరి, జంషర్, పోలప్ప లింగన్న, విజయ్ కుమార్, తేజ, తల్వార్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**కృష్ణ, జనవరి 12, (జనంసాక్షి):** మండలం గుడేబల్లూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నేటి తరం వివేకానందను స్ఫూర్తి తీసుకోవాలన్నారు. జాతీయ యువజన దినోత్స వం ప్రతి సంవత్సరం జనవరి 12న జరపడంజరుగుతుందని భారత దేశ ఆవనత్యంన్ని సనాతన ధర్మాన్ని, ప్రపంచ నలుమూలల సాటి చెప్పిన మహానీయుదుని ఓటమి అనేది నిరంతరం శ్రమించే శ్రామికులను చూసి భయపడుతుందని పవిత్రంగా ఉండటం ఇతరులకు మంచి చేయడమే మతాల యొక్క సారాంశం అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన శుభాకాంక్షలు తెలుపుతూ.. భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు వివేకానంద అనే కొనియాడారు. నేటి యువత స్వామి వివేకానంద చరిత్ర తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. మన ఆశలు ఆశయాలు నెరవేరాలంటే ప్రతి ఒక్కరు అడుగుజాడల్లో నడవాలని దిశనిర్దేశం చేశారు. ప్రపంచ దేశాల్లో పరివర్తన తీసుకువచ్చిన భారతీయ శక్తి వివేకానంద అని గుర్తు చేశారు సామాజిక స్ఫూర్తి ఉన్న ఎవరైనా స్వామి వివేకానంద చరిత్ర చదవాలని అన్నారు. స్వామి వివేకానంద నరుడే నారాయణను అని మానవసేవి మాధవ సేవ అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. యువశక్తి అనునది అను శక్తి కంటే బలమైనదని వివేకన చైతన్యమే రక్షణగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని నేటి యువత అతని సూక్తాలను ఆదర్శంగా తీసుకుని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు. మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, పోలీస్ రామస్వామి, రాధాకృష్ణ, కశినాథ్ దండు చక్రినాథ్, (చక్రి), నరేష్ పందు, ఆకాశ్ నందు, కార్తీక్, హరికృష్ణ, యువకులు పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- బిజెపి రాష్ట్ర నాయకుడు రతంగ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 12, (జనంసాక్షి):** స్వామి వివేకానందుని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి అని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు రతంగ్ పాండు రెడ్డి అన్నారు. ఆదివారం వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్క్‌లో బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మాట్లాడుతూ నేటి పరిస్థితిలో దేశం కోసం యువత వివేకానందుని అడుగుజాడల్లో నడ వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్, బిజెపి, ఎబివిపి నాయకులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**మఖ్తల్, జనవరి 12, (జనంసాక్షి):** మక్తల్ మండలంలోని జక్లేర్ గ్రామంలో లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి, బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ వివేకానంద బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శ ప్రాయమని అన్నారు. ముఖ్యంగా యువత వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని ముందంజ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ కిరణ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంజన్ ప్రసాద్, అనుగొండ శ్రీనివాస్, రమేశ్ రావు, సూగురు జైపాల్ రెడ్డి, అంబాదాస్ రావు, నాగరాజు, మఠం వాదిరాజు, మామిళ్ల పృథ్వీరాజ్, సాయిజ్యోతి వెంకటయ్య, అంజి రెడ్డి, నేతలు ప్రశాంత్ కుమార్ రెడ్డి, రాజుల ఆశిరెడ్డి, నర్సిములు, మారుతీ గౌడ్, రాములు, ఓం ప్రకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద



**మక్తల్, జనవరి 12, (జనంసాక్షి):** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పంజుగుల గ్రామంలో మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, జనవరి 12, (జనంసాక్షి):** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన జక్కుల లింగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతురాలు రాములమ్మ గురించి దారమోని గణేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, పంజుగుల గ్రామ దారమోని గణేష్ సహకారంతో లింగమ్మ కుటుంబానికి 50కెజీల బియ్యం, ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు, తెలంగాణ జాగృతి నాయకుడు దారమోని గణేష్, మాజీ ఉప్ప సర్పంచ్ శ్రీను, మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్, జక్కుల కొండమ్మ,జక్కుల చిట్టెమ్మ, ముచ్చింతల సాయిలు, ముచ్చింతల వెంకటయ్య, గోరేటి రామస్వామి, జక్కుల ఉషేన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఖిల్లాలో ప్రకాష్ మిల్క్ సెంటర్ క్యాలాండర్ ఆవిష్కరణ

**ఖిల్లా ఘనపురం, 12 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక పాల వ్యాపారి ఆగారం ప్రకాష్ క్యాలాండర్‌ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల చేతుల మీదుగా నూతన క్యాలాండర్ ఆవిష్కరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల్ నాయకులు రవి నాయక్, ఆగారం ప్రకాష్, అజీమ్, రాములు నాయక్, ముజహీద్, గౌస్, పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

- ఎబివిపి మఖ్తల్ పట్టణ అధ్యక్షులు అంజిరెడ్డి



**మఖ్తల్, జనవరి 12, (జనంసాక్షి):** మక్తల్ పట్టణంలోని స్వామి వివేకానంద చౌరస్తా లో స్వామి వివేకానంద 162వ జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మక్తల్ నగర కార్యదర్శి వంశీ, వినయ్, సందీప్ నిహాల్, నాని శరణ్, అభి రమేష్ హరీష్ శివప్రసాద్, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడి



**వనపర్తి, జనవరి 12, (జనంసాక్షి):** క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయని గెలుపోటములను సమానంగా స్వీకరించాలని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం వనపర్తి మండల పరిధిలోని కిష్ట గిరి గ్రామములో సంత్ సేవాలాల్ క్రికెట్ పోటీలను రావుల చంద్రశేఖర్ రెడ్డి బ్యాటింగ్ చేసిప్రారంభించి, క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడల వల్ల ఐక్యత, మానసిక ప్రశాంతత, ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహ బహుమతులు ప్రకటించి ఉత్సాహ పరిచారు. అనంతరం నూతనంగా ఉద్యోగాలు పొందిన శంకర్ నాయక్,మోహన్ నాయక్ లను సన్మానించారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్,ధర్మా నాయక్,కృష్ణా నాయక్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి



**మల్దకల్, జనవరి 12, (జనంసాక్షి):** మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అమరవాయి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ పోటీలను మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తూమ్ కృష్ణారెడ్డి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో క్రికెట్ పోటీలను నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. క్రీడాకారులకు ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని అన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ మహేష్, రంగన్న, గోపాల్, క్రికెట్ నిర్వాహలు నవీన్, ప్రసాద్, జమ్మన్న, అశోక్, రాజ్ కుమార్, రాజు, అరవింద్, రఘు, క్రికెట్ క్రీడాకారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రంగవల్లులు

- విజేతలకు బహుమతుల ప్రదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 12, (జనంసాక్షి):** నారాయణపేట పట్టణం మడి ఎస్ఎస్‌కే సమాజ్ మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో మహిళలు ఆసక్తిగా పాల్గొని పోటాపోటీగా ముగ్గులు వేశారు ఈ పోటీలో ప్రథమ బహుమతి బిందు అర్జున్, రెండవ బహుమతి జ్యోతి రాకేష్,తృతీయ బహుమతి కల్పన వినోద్ గెలుచుకున్నారు. వీరికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ, ఎస్ఎస్‌కే సమాజ్ మహిళా అధ్యక్షులు యశ్వబాయి అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 12, (జనంసాక్షి):** నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బస్టాండ్లలో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున కొత్త బస్టాండ్‌లో ప్రయాణికులను, అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో అకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు బ్యాగులు, విలువైన బంగారు వస్తువులు, సెల్ ఫోన్లు జాగ్రత్తగా చూసుకోవాలని ప్రయాణిం చేటప్పుడు కొత్త వ్యక్తులు ఏమైనా తినిబండారాలు ఇస్తే తీసుకోరాదని ఎస్ఐ తెలిపారు. అలాగే కాలనీలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వారి సమాచారం వెంటనే నారాయణపేట పోలీసులకు ఇవ్వాలని ఎస్ఐ ప్రజలను కోరారు. ప్రజల అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ గారు కోరారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముగ్గుల పోటీలు

**వనపర్తి, జనవరి 12, (జనంసాక్షి):** ధనుర్మాస ఉత్సవాలు, సంక్రాంతి సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు 29 మంది మహిళలు పాల్గొన్న ఈ పోటీలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మహిళా టీచర్లు సుధారాణి, జనంపల్లి శ్రీదేవి, డాక్టర్ దివ్య తేజ న్యాయ నిర్ణయితలుగా విచ్చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను నిర్ణయించడం జరిగింది. ప్రథమ విజేత అప్పరాల నిఖితకు రూ .5000, ద్వితీయ విజేత మల్లేశ్వరికి రూ.3000, నగదు బహుమతులు, తృతీయ విజేత కలకొండ మిత్రకు ప్రత్యేక బహుమతితో పాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను ముఖ్య అతిధులుశ్ సింగిరెడ్డి వాసంతి, ఆలయ ధర్మకర్త శ అయ్యలూరి రఘునాథ ఆచార్యుల చేతులమీదుగా పంపి



ణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జ్యోషి సంధ్య గోపాల శర్మ ,అంగడి నరేందర్, ఐటీసీ డీలర్ మధుసూదన్ రెడ్డి, శ్రీవారి భోజనశాల యజమాని మానస గంగాధర్ సహకరించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, సీనియర్ నాయకులు నీల స్వామి, వేణు రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎం.మాధవరావుపల్లి సునీల్ వాల్మీకి, విద్యార్థి సంఘం నాయకులు హేమంత్ ముదిరాజ్, నాయకులు కడం శేఖర్, దండు శీను, యాది, వార్డు మహిళా అధ్యక్షురాలు దండు సుజాత, వెంకటేశ్వర స్వామి భక్త బృందం యువకులు, వికాస తరంగిణి సభ్యులు, అంగన్వాడీ కార్యకర్త పద్మ దండు చిత్ర, శ్రీనివాసులు, దండు యాది జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్ తెగుపడి కాలిన మిరప పంట





**మల్దకల్, జనవరి 12, (జనంసాక్షి):** మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో నరసింహులు అనే వ్యక్తి ఆయన సొంత పొలంలో కరెంటు పెద్ద లైను పోలు వైరు తెగిపోవడంతో 5 క్వింటాల మిరప పంట కాలిపోయిందని బాధితుడు వాపోయాడు. విద్యుత్ వైరు తెగుపడి 24 గంటలు గడిచిన అధికారులు స్పందించలేదని బాధితుడు ఆరోపించారు. రాత్రి వేళలో పంటచేనులో ఎవరైనా వ్యక్తులు అక్కడికి పోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు స్పందించి వెంటనే తెగిపడిన వైరును సరిచేసి ప్రాణాల నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మధ్వార్ గ్రామంలో ఘనంగా స్వామి వివేకానందుని జయంతి వేడుకలు



**మఖ్తల్, జనవరి 12, (జనంసాక్షి):** మక్తల్ మండల పరిధిలోని మధ్వార్ గ్రామంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ యువకుల ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సుసంపన్నంగా విరజిల్లావలసిన మన దేశం బ్రిటిష్ వారి కబంధహస్తాల్లో నలిగిపోతున్న రోజులలో భారతీయులంతా చీకట్లో బ్రతుకుతున్న కాలంలో అలాంటి సమయంలో కుల, మత, జాతి, లింగ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరిని ఆదర్శంగా యువతకు రోల్ మోడల్‌గా స్వామి వివేకానందుడు ఆదర్శంగానిలిచాడని. స్వామి వివేకానందుడు బ్రతికింది కేవలం 39 సంవత్సరాలే కానీ మరొక వేయి సంవత్సరాలు గడిచిన కూడా చెరిగిపోని ముద్ర వేశారన్నారు. అలాంటి మహనీయుని గురించి ఆయన జీవితంలో ఎదుర్కొన్న కష్టాల గురించి భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచమంతా ఎలా చాటారో యువతకు మనము చెప్పాలని ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, బ్యాంకు నర్సిములు, పంచాయతీ సెక్రెటరీ తిమ్మప్ప, టీచర్ జగ్గం శివ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

- సేరిపల్లె వివేకానంద యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్



**శ్రీరంగాపూర్, జనవరి 12, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని సేరిపల్లె గ్రామంలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలవేసి ఆయన చేసిన గొప్ప సేవలను స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య నాగరాజు సాగర్, కాశన్న సాగర్, ఎం ఈశ్వరయ్య యాదవ్,రామన్ గౌడ్, మహానంది యాదవ్ డాక్టర్ ఆంజనేయులు ,వివేకానంద యూత్ సభ్యులు చంద్రశేఖర్, మహేష్, రాముడు, శ్రీశైలం, రవీందర్, రాముడు, వెంకటయ్య, శివ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# క్రీడా పోటీలే బంగారు భవిష్యత్తుకు మార్గాలు

- విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి
- క్రీడలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో, జనవరి 12, (జనంసాక్షి):** గ్రామీణ స్థాయిలో ఆడే క్రీడలే బంగారు భవిష్యత్తుకు మార్గాలు అవుతాయని విద్యార్థులు చదువుతూ పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని గతంలో ఎన్నడూ లేని విధంగా యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలను చేపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా, వైద్యం, వ్యవసాయం, నీటిపారుదల లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి త్వరితగతిన నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలను అందించేందుకు కృషి చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాలలోని పెద్దలు సహకరించి ఏకగ్రీవ గ్రామాలను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ మన్యపు రెడ్డి, రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసిలు సోలిపురం రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, వెంకటస్వామి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, జయంతి అందరూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**మల్దకల్, జనవరి 12, (జనంసాక్షి):** స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ఆదివారం మల్దకల్ మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి బీజెపి మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నేత పాల్వాయి రాముడు. కౌన్సిల్ రెడ్డప్ప, దామ నాగరాజు, గోకరి, కిషోర్, ఖాజా మొయినుద్దీన్, నర్సింహులు, విజయ్ గౌడ్, బలరాం, రంగస్వామి, జయన్న, సురేందర్, తిమ్మప్ప, వీరన్న గౌడ్, తిరుమల, తిమ్మప్ప, లక్ష్మన్న, రమేష్, రాజు, శివకుమార్ గౌడ్, భాస్కర్ గౌడ్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద : ఏబీవీపీ





**వనపర్తి టౌన్, జనవరి 12, (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో 162వ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి, పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అర్జున్ సాతర్ల పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నవ భారత స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని, వివేకానందుడు భారతీయతకు నిలువెత్తు నిదర్శనం అని, ప్రపంచ దేశాలకు భారత ఖ్యాతినీ విస్తరింపచేసిన మహానుభావుడు అన్నారు. భారతీయ విలువలను, సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన కర్మయోగి అని,వివేకానందుని ఆశయాలకు అనుగుణంగా మనం అందరం కూడా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని, అదేవిధంగా వివేకానంద స్ఫూర్తి యువతకు, విద్యార్థులకు ఆదర్శం అన్నారు. ఈ దేశం భవిత యువతగా మన మీదనే ఆధారపడి ఉందన్నారు. ఈ కార్య క్రమంలో నగర అధ్యక్షులు చంద్రశేఖర్, వ్యవస్థ ప్రముఖ్ గోవింద్ గుప్తా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, ఓంమేష్, వినయ్, బాలకృష్ణ, బంటి, జ్ఞానేశ్వర్, పవన్, విష్ణు, గణేష్, చరణ్, గిరిధర్, పాల్గొన్నారు.

## ముగ్గులు భారతీయ సంస్కృతికి ప్రతీకలు

- మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.కృష్ణ



**వనపర్తి, జనవరి 12, (జనంసాక్షి):** ముగ్గులు వేయడం, కళ్ళాపి చల్లడం భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని వనపర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మెన్ బి.కృష్ణ వివరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ పరిధిలోని చిట్యాల డబుల్ బెడ్ రూముల కాలనీ వాసులకు ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. కాలనీకి చెందిన 28 మంది పోటీలో పదగా, అందులో పలువురు ముస్లీం మహిళలు కూడా పాల్గొని పలు ఆకృతుల్లో ముగ్గులు వేసి ప్రతిభను చాటుకున్నారు. అత్యంత సుందరంగా రంగవల్లులను తీర్చి దిద్దిన ముగ్గురిని శిరీష (ప్రథమ),కృప (ద్వితీయ),జ్ఞానేశ్వరి (తృతీయ) విజేతలుగా ఎంపిక చేసి వారికి ప్రత్యేక బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న అందరికి ప్రోత్సాహక కానుకలు అందజేశారు. ముఖ్య అతిథులుగా బి.కృష్ణతో పాటు ఐద్వా, సీఐటీయూ నాయకురాళ్ళు ఎ.లక్ష్మి, సునీత, వక్ఫ్ కమిటీ ఉమ్మడి జిల్లా మాజీ చైర్మెన్ సర్దార్ ఖాన్ లు పాల్గొని బహుమతులను ప్రదానం చేశారు. కాలనీ ప్రముఖులు మండ్ల రాజు, నిరంజన్, జమీర్ ఖాన్, బలరామ్ వెంకటేశ్, గద్వాల సాయిలీల, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ మండల ప్రజలకు వనపర్తి నియోజకవర్గ

- ఎమ్మెల్యే సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



**శ్రీరంగాపూర్, జనవరి 12, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలో తేదీ 12 జనవరి 2025 ఆదివారం రోజున అన్ని గ్రామాలలో ప్రజలకు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి మొదటి సంవత్సర పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం తరపున జరిగిన వివిధ అభివృద్ధి పనులు తెలియజేస్తూ నూతన సంవత్సరము, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రీటింగ్ కార్డు, క్యాలెండర్ ప్రతి మండలానికి పంపించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి బీసీ సెల్ ప్రెసిడెంట్ పలుస రాజు గౌడ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షు ఈర పాగ కురుమన్న, ఎస్టీ సెల్ నాయకులు బలరాం నాయక్ కాంగ్రెస్ నాయ కులు మేకల వెంకటయ్య యాదవ్ కంబాలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల వెంకట యాదవ్ జె లక్ష్మయ్య, జెక్కిష్ణయ్య జె రాముడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# మఖ్తల్ శిశుమందిర్ కేంద్రంగా విభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీలు







**మఖ్తల్, జనవరి 12, (జనంసాక్షి):** సరస్వతీ విద్యా పీఠం తెలంగాణ ఆధ్వర్యంలో ప్రతి విద్యా సంవత్సరం ఖేల్ కూద్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా 2024–25 విభాగ్ స్థాయి ఖేల్ కూద్ ఆటల పోటీలు మఖ్తల్ శిశుమందిర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ ఖేల్ కూద్ పోటీల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సరస్వతీ శిశుమందిరాల నుండి 400 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడల నిర్వహణ రెండవ రోజు సమారోప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మఖ్తల్ మాజీ శాసన సభ్యులు చిట్టెం రాం మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య, ముఖ్య వక్తగా పాలమూరు విభాగ్ ఉపాధ్యక్షుడు మద్ది అనంత రెడ్డి హాజరారయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందిస్తు విద్యార్థి యొక్క సంపూర్ణ వికాసమే విద్యా లక్ష్యంగా పని చేస్తూ 50 సంవత్సరాల నుండి తనదైన శైలిలో ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించినదని తెలియచేసారు. విద్యార్థులకు ఆటలు పాటల ద్వారానే శారీరక మానసిక ఉల్లాసం వికాసం అభివృద్ధి చెందుతా యని నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం విద్యార్థు లకు జిల్లా విభాగ్ ప్రాంత స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అ నంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సంప్రదా యాలను కాపాడుతూ స్వామి వివేకానంద లాంటి మహానుభావుల స్ఫూర్తితో ఆవిర్భవించిన శిశుమందిరాలను ఆదరించి గౌరవించాలని అన్నారు. విద్యార్థులు అందరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని అన్నారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లికార్జున్, వైస్ చైర్ పర్సన్, ఎంఇఓ అనిల్ గౌడ్, మఖ్తల్ సిఐ చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర సింహ గౌడ్, శైక్షణిఖ్ ప్రముఖ్ కృష్ణ మోహన్, అధ్య క్షులు రఘుప్రసన్న భట్, మనసాని వెంకటేష్, ప్రతా ప్ రెడ్డి ,చంద్రశేఖర్, పసుల నరసింహ రెడ్డి, తపస్ రవీందర్, నాగార్జున్, జుట్ల హనుమంతు, శరణప్ప, దామోదర రమేష్, పూర్వ విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పిఈటిలు పాల్గొన్నారు.

# కరాటే బెల్టుల ప్రధానోత్సవం




**మఖ్తల్, జనవరి 12, (జనంసాక్షి):** మక్తల్ మండలంలోని జక్లేర్‌లో డ్రైగన్ షోటొ ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా పి.సి.సి ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జక్లేర్ ప్రాంతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి కరాటే బెల్ టెస్ట్‌ను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. చిన్నారు చేసినటువంటి కటాస్, కుమ్మటి, జూడోలను చూసి వారు ఆనందించారు. ఇలాంటి సాహసాలు చేస్తుంటే టీవీలోనే చూశాను కానీ నిజంగా కరాటే చిన్నారులు చాలా చక్కని సహాసాలు చేస్తున్నారు అని వారు అన్నారు. ఈ కరాటే నేర్చుకోవడం వల్ల సమాజంలో గౌరవం పెద్దలపట్ల మర్యాద క్రమశిక్షణ శారీరక దృఢత్వంతో పాటు చదువులో జ్ఞాపకశక్తి, చురుకుదనం ఉంటుందన్నారు. ఇంతటి పెద్ద సమాజాన్ని నిర్మించిన కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్, షేక్ అబ్దుల్ సలాం, చీఫ్ ఎగ్జామినర్ సి.అంబరీష్‌లను వారు అభినందించారు. జక్లేర్‌లో నిర్వహించిన బెల్ టెస్ట్‌లో జక్లేర్ ప్రాంతా విద్యార్థులు పాల్గొని అన్నింటిలో కూడా విజయాల సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను తయారు చేస్తున్నటువంటి కరాటే మాస్టర్ శేఖర్, వెంకటేశ్, అర్ఫత్, మోసిన్, కరాటే మాస్టర్లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే వైస్ ప్రెసిడెంట్ అంజన్న ప్రసాద్, సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం, ఎగ్జామినర్ అమ్రేష్, టోర్నమెంట్ ఇంచార్జ్ సలీం, కరాటే మాస్టర్లు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**సదాశివపేట, జనవరి 12, (జనంసాక్షి):** సదాశివపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమైక్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సమైక్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు చేస్తున్న సేవలకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, సమైక్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ పట్నం సురేష్, ప్రధాన కార్యదర్శి డాకురి శివకుమార్ గౌడ్, సదాశివపేట మండల వైస్ చైర్మన్ చింత రమేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు విగ్నేష్, ప్రశాంత్, ప్రభాకర్, కిషోర్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు



**మఖ్తల్, జనవరి 12, (జనంసాక్షి):** స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్తల్ లో ఓపెన్ స్కూల్ విద్యార్థులతో, ఉపాధ్యాయులతో పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామి వివేకానంద యొక్క సేవలను, దేశభక్తి, నైతిక విలువలను, భారతదేశ సంస్కృతిని ప్రపంచానికి తెలియజేసిన ఘనత స్వామి వివేకానందుని అన్నారు. యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని నేటి యువత రోజును జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవాలని ఉమ్మడి మండల మాగనూరు, మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్ తెలియజేశారు. ఉపాధ్యాయులు నాగార్జున, గోపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, రవీందర్, వెంకటరాములు, రాకేష్, జగదీష్, కుమ్మరి వెంకట రాములు, రామాంజనేయులు, రాజగోపాల్, మధుసూదన్ గౌడ్ పాల్గొన్నారు

## శిరసనగండ్లలో నారాయణ్ అన్నదమ్ముల ఆత్మీయ సమ్మేళనం



**చారకొండ, జనవరి 12, (జనంసాక్షి):** కలిసి ఉంటే కలదు సుఖం అనే విధంగా మండలంలోని సిరుసనగండ్ల గ్రామంలో నారయణ్ అనే ఒకే కుటుంబానికి చెందిన 48 మంది అన్నదమ్ములు కలిసి ఆదివారం సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన ఒకే కుటుంబానికి చెందిన నారాయణ్ కుటుంబీకులు కలుసుకోవడం ఆనందంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఒకరికొకరు తమ కష్టసుఖాలను తెలుసుకున్నారు.

## కెయాల్‌ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఫుట్బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్పై



**పెబ్బేరు, జనవరి 12, (జనంసాక్షి):** పెబ్బేరు పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫుట్బాల్ పోటీలు నిర్వహించారు. కెయాల్‌ఆర్ స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు కే కృష్ణ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన ఫుట్బాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెబ్బేరు ఎస్పై హరిప్రసాద్ రెడ్డి విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. స్వామి వివేకానంద గారి చిత్రపటానికి పూలమాల వేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, కష్టపడ్డ వారికే విజయాలు దగ్గరవుతాయని, చెడు ప్రవర్తనలకు అలవాట్లకు యువత దూరంగా ఉండలని సూచించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌కు హిందూ జాగృతి సంఘం సభ్యులు కెఎల్‌ఆర్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పేద బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆంజనేయులు



**చారకొండ, జనవరి 12, (జనంసాక్షి):** మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నేత ఎల్క శ్రీను మృతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింత ఆంజనేయులు, చారకొండ ఏరియా కార్యదర్శి బాల స్వామి, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని జూపల్లిలో సీపీఎం నేత ఎల్కశ్రీను భౌతికాయం వద్ద సీపీఎం నేతలు, పలువురు నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పేదలు, కార్మికులు, రైతుల పక్షాన వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. అనంతరం కళాకారుల ఆట పాటలతో అంతీమయాత్ర నిర్వహించి ఘనంగా వీడ్కోల్ పలికారు. నివాళులర్పించిన వారిలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పరుశరాములు, నేతలు శివరాములు, ఆంజనేయులు, సిపిఐ తాలూకా కార్యదర్శి పులిజాల పరుశురాం పాల్గొన్నారు.

### క్రీడలతో పాటు వ్యక్తిత్వ వికాసం కోసం
## యువత నడుంబిగించాలి



గెలిచినవారు ఉత్సాహంగానే ఉంటారు కానీ ఓడిన వారు మాత్రం విజయానికి నాందిగా తీసుకొని మరో మెట్టు ఎదగాలని ఆకాంక్షించారు. సేమి ఫైనల్.2 పోటీల్లో మస్కతి సీసీ హైదరాబాద్ పై నేషనల్ కలిమ్ ఎలెవన్ విజయం సాధించి ఫైనల్లో ప్రవేశించింది. జనవరి 14 న జరగబోయే ఫైనల్ పోటీల్లో డాలి సీసీ నగర్ కర్నూల్ మరియు నేషనల్ కలిమ్ ఎలెవన్ జహీరాబాద్ మధ్య జరగనుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అబుద్ యెఫై, ఆదం యాఫ్ఇ, పబ్బతి సంతోష్ కుమార్, రాములు నేత, విజయరాథోడ్, అబ్దుల్లా, ఫిరోజ్, జ్యోతి పడాల్, అప్సర్ దిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ రక్షణ సమ సమాజ నిర్మాణమే సంఘ్ లక్ష్యం



కంకణ బద్దులు కావాలని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీగిరి పీఠం సదానంద స్వామి మాట్లాడుతు ధర్మాన్ని మనం రక్షిస్తే అది మనను రక్షిస్తుందని అన్నారు. సనాతన ధర్మమే మనిసికి అంద అని దానిని కాపాడు కోవాలి అన్నారు. గ్రామంలో సంఘ్ కార్యకర్తలు నిర్వహించిన పాత సంచ్చాలంకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ లక్ష్మణ, తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వారిని పరామర్శించిన వనపర్తి కాంగ్రెస్ పార్టీడిసిసిబి అధ్యక్షుడు



**శ్రీరంగాపూర్, జనవరి 12, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన బోయ కన్నయ్య బైకు మీద వెళుతుండగా ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో పలు దావకాలలో ట్రీట్మెంట్ చేయించుకుని శ్రీరంగాపూర్ కు వచ్చిన విషయం తెలుసుకొని వనపర్తి జిల్లా కాంగ్రెస్ రాజేందర్ ప్రసాద్ యాదవ్ వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. బోయ కన్నయ్య గారి మెడికల్ బిల్లుల గురించి అడిగి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించడానికి ప్రయత్నం చేస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు బి రాములు యాదవ్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్ ఉపాధ్యక్షుడు విష్ణు ముదిరాజ్ మండల రైతు కమిటీ అధ్యక్షుడు పి.రాముడు మండల సోషల్ మీడియా రమేష్ బహుజన్ రమేష్ ల్యాబ్ సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పల్లెకు పండగొచ్చింది..!

- పల్లెలో సంక్రాంతి పండగ వాతావరణం
- జిల్లా వ్యాప్తంగా సంబరాలు





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 12, (జనంసాక్షి):** భగభగ భోగిమంటలే.. గణగణ గంగిరెద్దులే.. కణ కణ కిరణ కాంతులే... ధగధగ ధనుస్సూ ర్యుడే.. చకచక మకరరాశిలో.. మెరిసే మురిసే సంక్రాంతి అన్నట్లు జిల్లా అంతటా సంక్రాంతి సందడి నెల కొంది. సూర్య భగవానుడు ధనుస్సు రాశి మకర రాశిలోకి సంక్రమించడమే మకర సంక్రాంతి... సంక్రాంతి సంబరాల్లోని మొదటి పండుగైన భోగిని ప్రజలు సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు.

**పండగ సందడితో పల్లెసీమలు**

ధనుర్మాసం నుంచి సంక్రాంతి వరకు ఈ పండుగ వాతావరణంతో తెలుగు పల్లెసీమల్లో సందడి నెల కొంటుంది. అందుకే ఉద్యోగం, వ్యాపారరీత్యా హైదరా'బాధ'ల్లో ఉన్నా, మరో నగరాల్లో స్థిర పడినా సంక్రాంతి పండక్కి, పల్లెను విస్మరించలేని బలహీనతలో ఉంటారంతా. 'కోడికూతతోనే మేల్కొనేవారం.

**కనుమే అత్యంత ముఖ్యం**

ఏడాది పాటు రైతు తన కష్టసుఖాల్లో పాలుపంచుకునే పశువులను పూజించేందుకు రైతులు ఎంతో ఇష్టపడుతారు. కనుమ రోజు వీటి సింగారానికి అవసరమైన కలర్లు, రంగు పేపర్లు, బెలూన్లు, మెడగంటలు ఇప్పటికే రైతులు సిద్ధం చేసుకున్నారు. పశువులను అలంకరించాక ఆవుల దొడ్లకు పూజ చేసి తోరణాలు కడుతారు.

**పిండివంటల ఘుమఘుమలు**

సంక్రాంతి రోజు ముఖ్యంగా పోలేలు చేస్తారు. కచ్చితంగా చక్కెర పొంగలి చేయడం ఆనవాయితీ. తెలుగువారు పిండివంటలు చేస్తారు.మహిళలకు రంగోలి పోటీలు,చిన్నారులు గాలిపటాలహెూరు, యువకులు గ్రామీణ క్రీడల్లో తలమునకలై ఉంటారు.

**హనుమాన్ మందిరం వద్ద భోగి మంటలు**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల సంజీవని హనుమాన్ మందిర్ ప్రాంగణంలో ముందస్తుగానే భోగి మంటలు వెలిగించారు. కార్యక్రమానికి కాలనీలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి హెూప్ న్యూరో ఆసుపత్రి డాక్టర్ కృష్ణమూర్తి, చైతన్య హాజరైనారు. సంజీవిని హనుమాన్ మందిర్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. అధ్యక్షులు రవి కొండలు, ఉపాధ్యక్షులు డి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కె. అరుణ్ కుమార్ (ఎస్వి), సభ్యులు బక్కన్న, విష్ణువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు చారి పర్యవేక్షణలో నిర్వహించారు.

## లట్టుపల్లిలో హన్మ్య నాయక్ స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం



**బిజినేపల్లి, జనవరి 12, (జనంసాక్షి):** సంక్రాంతి పండుగ సందర్భంగా బిజినెపల్లీ మండల పరిధిలోని లట్టుపల్లిలో గ్రామమాజీ సర్పంచ్ హన్మ్య నాయక్ స్మారక గ్రామ స్థాయి క్రికెట్ పోటీలను లట్టుపల్లి క్రికెట్ క్రీడా ప్రాంగణంలోలో ఆదివారం నాడు గిరిజన నాయకుడు ముడవత్ గోవిందు నాయక్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల17 వరకు వివిధ టీం సభ్యులతో 10 ఓవర్లకు ముగింపు చేయనున్నట్లు తెలిపారు. చివరగా గెలిచిన మొదటి బహుమతి 25వేల నగదు రెండవ బహుమతి 15 వేల నగదు ఈనెల 17న ఇవ్వనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చందు లాల్, పాండు నాయక్,భారతి, వెంకటయ్య,సాలేమ్మ, శంకర్ నాయక్, శాంతి, నాయకులు గోపాల్ నాయక్, పూల్య నాయక్, శ్రీను నాయక్, చేతన్, మునిందర్, శేఖర్, రాజు నాయక్ పాల్గొన్నారు.

## మానవపాడులో ఘనంగా ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**మానవపాడు, జనవరి 12 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూరు నియోజకవర్గ పరిధిలోని.. మానవపాడు మండల కేంద్రంలో ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కేఎం ఎస్ శ్రావణ్ కుమార్ రాయల్ ప్రోత్సాహంతో. ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం మానవపాడు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాశపోగు శేఖర్, ఉపాధ్యక్షుడు పురుషోత్తం ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, మాలిక్ భాష, దిలీప్, నరసింహ, వెంకట్రాముడు, వెంకటేష్, తేజ గౌడు, దుబ్బన్న పాల్గొన్నారు.

# క్రీడలు క్రమశిక్షణకు చిహ్నాం

- బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు, జనవరి 12, (జనంసాక్షి):** క్రీడలు క్రమశిక్షణకు చిహ్నామని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం పెబ్బేరు పట్టణంలోని మూడో వార్డు జర్నలిస్ట్ కాలనీలో మైదానంలో జరిగిన బిపిఎల్ క్రికెట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటములను ఆదర్శంగా తీసుకోవాలని, ముఖ్యంగా యువత చెడు మార్గాల వైపు కాకుండా క్రమశిక్షణ అల వాటు చేసుకోవాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరిస్తారని, వాటిని ఆదర్శంగా తీసుకొని క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. వివేకానందుని స్ఫూర్తిగా జీవితాన్ని అలవర్చుకోవాలని కోరారు. అనంతరం క్రీడాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతల స్కార్పియో, రాక్ స్టార్ విజయతలకు బహుమతులు అందజేశారు. రన్నర్ విన్నర్లకు సంబురాము, మేకల ఎల్లయ్య మూడో వార్డ్ కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు గోరేటి రమేష్, టీవీ 5 విజయ్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ అయోగ్ దామోదర్ హరికృష్ణ సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాడులకు భయపడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ కాదు

- ముఖ్యమంత్రి ఆదేశాలతోనే భువనగిరి బీఆర్ఎస్ ఆఫీస్‌పై యన్.యస్.యు.ఐ కార్యకర్తల దాడి
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు గవినోళ్ళ నరసింహారెడ్డి



**మక్తల్, జనవరి 12, (జనంసాక్షి):** యాదాద్రి భువన గిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దాడులకు భయపడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ కాదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు గవినోళ్ళ నర్సింహారెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలతోనే కాంగ్రెస్ నేతలు ఈ భౌతిక దాడులకు తెగబడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలపై బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేకనే ఇలాంటి దిగజారుడు చర్యలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం, దాడులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా? అని ప్రశ్నించారు. పదేండ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం, నేడు అరాచకాలకు చిరునామాగా మారిందని, దాడులు, తమ పాలన అని కాంగ్రెస్ మరో సారి నిరూపించుకుందని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జుట్ల సాగర్, శివా రెడ్డి, పట్టణ యువ నాయకులు, సాదిక్, కట్రెపల్లి కురుమూర్తి, పసుపుల భాస్కర్, చిన్నపొర్ల నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల పోటీలు శారీరక, మానసిక పురోగతికి ఓ వేదిక



**బాలానగర్, జనవరి 12, (జనంసాక్షి):** క్రీడల పోటీలు అన్ని వయస్సుల వారి సాంస్కృతిక, శారీరక, మానసిక పురోగతికి ఒక గొప్ప వేదిక లాంటివి అని మాజీ వైస్ ఎంపీపీ లింగు నాయక్, కో ఆప్షన్ నెంబర్ జమీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్ తదితరులు పేర్కొన్నారు. ఆదివారం బాలానగర్ మండలంలోని నేరేళ్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఈ పోటీలు క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే కాకుండా, జట్టు స్ఫూర్తిని పెంపొందించడంలో దోహద పడతాయని చెప్పారు. వివిధ ప్రాంతాలు మరియు సంస్కృతుల మధ్య స్నేహాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక శక్తి పెరుగుతుందన,వివిధ దేశాల, ప్రాంతాల ప్రజల మధ్య స్నేహం, ఆత్మీయత పెరుగుతుందని చెప్పారు. క్రీడల పోటీలు ఆ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తేవడంతో పాటు ప్రజల్లో ఐక్యతను పెంచడం, పోటీ తత్వాన్ని పెంపొందించడంలో తోడ్పడతాయని అన్నారు. ఈ తరహా పోటీలు క్రీడాకారుల జీవితానికి గొప్ప అవకాశాలు అందిస్తాయిని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుల్లో రాణించాలని, ప్రతి ఒక్కరికి సామాజిక స్పృహ ఉండాలని కోరారు. ఈ క్రీడలకు నెలలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా స్పాన్సర్స్ ముందుకు వచ్చి క్రీడలు జయప్రదం చేయించినందుకు క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగుకు దిగి ఉత్సాపరిచారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి వివేకానంద



**గుండుమాల్, జనవరి 12, (జనంసాక్షి):** గుండుమల్ మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం దగ్గర ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ పెద్దలు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మధుకర్ రావు మాట్లాడుతూ దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ యువత వివేకానంద స్వామిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లిలో వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎస్సై శంషోద్దీన్



**చారకొండ, జనవరి 12, (జనంసాక్షి):** స్వామి వివేకానంద జయంతి వారోత్స వాలు సందర్భంగా జూపల్లి గాంధీజీ యువజన సంఘం వాలీబాల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించడం జరిగింది. ప్రారంభించిన స్థానిక చారకొండ ఎస్సై శంషోద్దీన్ ముఖ్యతిదిగా హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి వాలీబాల్ పోటీలను ప్రారం భించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నాయిని పరంజ్యోతి, మాజీ ఉప సర్పంచ్ జగపతి, నిర్వాహకులు ఇర్ఫాన్, వెంకటేష్, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

## వైభవంగా గోదదేవి రంగనాథ స్వామి కల్యాణం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** బాలాజీమందిర్లో గోదాదేవి కల్యాణ వేడుకల్లో పాల్గోన్న మార్వాడీలు. దనుర్మసంలో బాగంగా ఆదివారం బాలాజీ మందిర్లో మాహేశ్వరి సమాజ్ ఆధ్వర్యంలో గోదదేవి రంగనాథ స్వామి కల్యాణం వేడుకలు కమనీయంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో బాగంగా ఆటపాటలతో భజన సంకీర్తనలు నిర్వహించారు.

# వివేకానంద హై స్కూల్‌లో ఘనంగా వివేకుడి జయంతి



**రాయికోడ్, జనవరి 12, (జనంసాక్షి):** రామకృష్ణ పరమహంస అనూంగ్య శిష్యుడు, యోగ తత్వ పితామహుడు, వేదాంతి, హిందూ యోగి, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త.. స్వామి వివేకానందుడికి ఘనంగా నివాళులర్పించారు. స్వామి వివేకానందుడి సేవలను గుర్తు చేస్తూ విద్యార్థులకు సీఐ మార్గ దర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

- బాలనగర్ ఎస్సై తిరుపాజి సూచన
- బాలనగర్‌లో ప్రారంభమైన ఎంబిపియల్ సీజన్ క్రికెట్ క్రీడలు



**బాలానగర్, జనవరి 12, (జనంసాక్షి):** యువత క్రీడల్లో రాణించి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని బాలానగర్ ఎస్సై తిరుపాజి పిలుపునిచ్చారు. ఆదివారం ఈ మేరకు సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని బాలనగర్ యువత ఆధ్వర్యంలో ఎంపీపీఎల్ ఫోర్త్ సీజన్ క్రికెట్ క్రీడలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎస్సై తిరుపాజితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, గణేష్ గౌడ్, దత్తు, శ్రీనివాసరావు, బిచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## మాదాసి కురువ క్యాలెండర్ ఆవిష్కరణ



**గద్వాల నడిగడ్డ, జనవరి 12, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని నల్లకుంట వాల్మీకి భవనంలో ఆదివారం మదాసి కురువ, మదారి కురువ అనే నినాదాలు చేస్తూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర సంఘం నాయకులు మదాసి కురువ జయరాములు, శ్రీనివాసులు, బాలరాజు ఆవిష్కరించారు. వారి సమక్షంలో జోగులాంబ గద్వాల జిల్లా మదాసి కురువ, మదారి కురువ ఎస్సీ సంక్షేమ శాఖ నూతన అధ్యక్షునిగా పుల్లూరు మదాసి కురువ వెంకటేష్, ఉపాధ్యక్షులుగా రామాపురం మాదాసి కురువ తిక్కయ్య, తనగల మాదాసి కురువ మధు, మాదాసి కురువ నాగేంద్రన్న, కొర్రిపాడు లక్ష్మీనారాయణ, మాన్ దొడ్డి మాదాసి కురువ మధు, ప్రధాన కార్యదర్శిగా మదాసి కురువ రవి ప్రకాష్‌ని, జిల్లా కోశాధికారిగా మదాసి కురువ బింగి బాలకృష్ణని, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోవెలదిన్నె తిక్కయ్య మొదలగు వారిని ఎన్నుకోవడం జరిగినది. కురువ కులం కులమే కాదు మదాసి కురువ, మదారి కురువ ఎస్సి సామాజిక వర్గంలో ఉన్నదనీ, ఇకనైనా రెవెన్యూ అధికారులు మదాసి కురువ మదారి కురువ ఎస్సి కుల పత్రాలు ఇవ్వవలసినదిగా సందర్భంగా అన్నారు.

## మాదాసి కురువ మాదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**మల్దకల్, జనవరి 12, (జనంసాక్షి):** గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట వాల్మీకి భవనంలో ఆదివారం జై మదాసి కురువ జై మదారి కురువ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. రాష్ట్ర సంఘం నాయకులు మదాసి కురువ జయరాములు, శ్రీనివాసులు, బాలరాజు సమక్షంలో జోగులాంబ గద్వాల జిల్లా మదాసి కురువ, మదారి కురువ ఎస్సీ సంక్షేమ శాఖ నూతన అధ్యక్షునిగా పుల్లూరు మదాసి కురువ వెంకటేష్, ఉపాధ్యక్షులుగా మాదాసి కురువ తిక్కయ్య ,తనగల మాదాసి కురువ మధు, మాదాసి కురువ నాగేంద్రన్న, లక్ష్మీనారాయణ, మాదాసి కురువ మధు, ప్రధాన కార్యదర్శిగా మదాసి కురువ రవి ప్రకాష్‌ని, జిల్లా కోశాధికారిగా మదాసి కురువ బింగి బాలకృష్ణని, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోవెలదిన్నె తిక్కయ్య మొదలగు వారిని ఎన్నుకోవడం జరిగినది.

# ప్రభుత్వ కార్యాలయాల్లో చోరీకి పాల్పడ్డ దుండగులు

## మరో మద్యం దుకాణంలో చోరీ.. ఒకేరోజు న్యాల్‌కల్‌లో నాలుగు చోట్ల దొంగతనాలు







**న్యాల్ కల్, జనవరి 12, (జనం సాక్షి) :** ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఒకే రోజు నాలుగు చోట్ల చోరీకి పాల్పడ్డారు గుర్తు తెలియని దుండగులు. ప్రభుత్వ కార్యాలయాలను లక్ష్యంగా చేసుకొని ఘాతుకానికి పాల్పడ్డారు. శనివారం, ఆదివారం సెలవు దినాలు కావడంతో ఘాతుకానికి ఒడిగట్టారు. ప్రభుత్వ కార్యాలయాల తలుపులు, కిటికీలు, ఓ మద్యం దుకాణం గోడను పగలగొట్టి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డ ఘటన.. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.

**ఎమ్మార్వో, ఎంపీడీఓ,ఐకెపి ప్రభుత్వ కార్యాలయాల్లో అర్ధరాత్రి చోరీ ఘటన :** గుర్తు తెలియని దుండగులు ఆదివారం అర్ధరాత్రి ఘాతుకానికి పాల్పడ్డారు. జహీరాబాద్ గ్రామీణ సిఐ జక్కుల హనుమంతు, స్థానిక ఎస్సై చెల్లా రాజశేఖర్, ఘటనా స్థలంలో స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన న్యాల్ కల్ లోని తహసిల్దార్, మండల ప్రజా పరిషత్, ఇందిరా క్రాంతి పదం ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామంలోని శ్రీ సిద్ధి వినాయక వైన్ షాప్ లో ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంటన్నర నుండి రెండు గంటల మధ్యలో (40/42) సంవత్సరాల వయసు లోపు గల ఇద్దరు గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ప్రభుత్వ కార్యాలయాల తలుపులను పగలగొట్టి కార్యాలయాల్లోని బీరువాల తాళాలను పగలగొట్టి సామాగ్రిని చిందర వందర చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రూ: లక్షలు విలువ చేసే కంప్యూటర్, అంతర్జాల పరికరాలు, విలువైన రికార్డులు, తదితర సామాగ్రిని దుండగులు చోరీకి పాల్పడక పోవడంతో సంబంధిత అధికార సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. గ్రామంలోని శ్రీ సిద్ధి వినాయక వైన్ షాపు వెనుక భాగంలోని తలుపును విరగ్గొట్టి లోపలికి ప్రవేశించిన అనంతరం వైన్ షాప్ గోడను పగల గొట్టి షాపులోకి దుండగులు చొరబడి కొంత నగదుతో పాటు మద్యం బాటిళ్లతో పరారయ్యారు.

**విచారణ చేపట్టిన సంగారెడ్డి క్లూజ్ టీం, స్థానిక సీఐ, ఎస్ఐ :** ప్రభుత్వ కార్యాలయాలు, ఓ మద్యం దుకాణంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు అన్న విషయం తెలుసుకున్న స్థానిక జహీరాబాద్ గ్రామీణ వల అధికారి (సీఐ) జక్కుల హనుమంతు, ఎస్సై చెల్లా రాజశేఖర్ లతో పాటు సంగారెడ్డి జిల్లా క్లూజ్ టీం పోలీస్ సిబ్బంది హుటా హుటిన ఘటనా స్థలం వద్దకు చేరుకొని విచారణ చేపట్టారు. తాసిల్దార్, మండల పరిషత్, ఇందిరా క్రాంతి పదం ప్రభుత్వ కార్యాలయాలతో పాటు స్థానిక మద్యం షాపులో జరిగిన చోరీ ఘటనపై అవసరమగు వివరాలను సేకరించారు. చోరీ ఘటన విషయాన్ని తెలుసుకున్న ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, ఎంపీడీఓ రాజశేఖర్, ఐకెపి ఇబ్బంది పరిశీలించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, మద్యం షాపు నిర్వాహకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై చెల్లా రాజశేఖర్ తెలిపారు. చోరీకి పాల్పడ్డ దుండగులను అధి త్వరలోనే పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162.వ జయంతి వేడుకలు



**కోహెడ జనవరి 12:(జనంసాక్షి ):**

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి కోహెడ మండల శాఖ అధ్యక్షుడు జాలిగాం రమేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన స్వామి వివేకానంద జయంతి పర్వదినాన్ని భారతీయులు ప్రతి సంవత్సరం యువజన దినోత్సవంగా జరుపుకుంటారు. వేదాంత, యోగ తత్వశాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తి మంత్రాలు అని అన్నారు. ఇప్పటికీ యువతలో స్ఫూర్తిని నింపుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి, తూటి బాపిరెడ్డి, మ్యాకల సురేందర్ రెడ్డి, మ్యాకల రజనీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ళ శ్రీనివాస్, బండ జగన్, కొండబత్తిని సతీష్, రామంచ రాంచంద్రరెడ్డి, కే. దామోదర్ గౌడ్, దావా శేఖర్, నరాల శ్రీకాంత్, చేపూరి తిరుపతి, నాగు అజయ్, నాగు శ్రీనివాస్, గోగికారి సతీష్, ఎసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎడమల రాజు, గొర్ల వెంకటస్వామి, చిగురు శ్రీకాంత్ రెడ్డి, తలారి సుధాకర్, బొమ్మగాని రంజిత్ కుమార్, పకిడే సంపత్, కత్తెర శ్రీనివాస్, దానవేని రమేష్, గుంటి బాలయ్య, మోడీ లక్ష్మణ్, పందిపల్లి రవి, అన్నాడి మధుసూదన్ రెడ్డి, కనకయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం గోడ పత్రికను ఆవిష్కరించిన సిఐ




**న్యాల్‌కల్, జనవరి 12, (జనం సాక్షి) :** న్యాల్ కల్ మండల రజక సంఘం గోడపత్రిక (క్యాలెండర్)ను జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జెక్కుల హణమంతు, ఎస్సై చెల్లా రాజశేఖర్ లు ఆవిష్కరించారు. ఆదివారం స్థానిక హద్నూర్ పోలీస్ స్టేషన్ లో మండల రజక సంఘం శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, సంఘం మండల అధ్యక్షుడు మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు నరేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మొగులప్ప, కోశాధికారి రవీందర్, సలహాదారు అడివన్న, సంఘం శ్రేణులు రవీందర్, రాములు, అంజన్న, రమేష్, వెంకటేశం, మాణికప్ప, లచ్చప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నీ

### గెలుపు ఓటములు సహజం : ఎస్ఐ నరేష్



**ఝరాసంగం, జనవరి 12 (జనం సాక్షి) :** శరీర దారుఢ్యతకు క్రీడాలు ఎంతో దోహదపడుతాయని స్థానిక ఎస్ఐ నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఝరాసంగంలో కంబాలపల్లి హనుమన్న పాటిల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాల్లో గెలుపు ఓటమిలు సహజమేనన్నారు. ఫైనల్ మ్యాచ్ లో ఝరాసంగం, పట్లూర్ తాండ జట్టులు తలపడగా 13 పరుగుల అధిక్యంతో పట్లూర్ తాండ క్రికెట్ జట్టు గెలుపొంది విన్నర్ ప్రైజు దక్కించుకున్నారు. రన్నర్ ప్రైజు ఝరాసంగం జట్టుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషం, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్, విజయ్ పాటిల్,ఈశ్వర్ పటేల్, ఉపసర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాణిక్యం యాదవ్, మాజీ సర్పంచ్ బసవరాజ్ పాటిల్, రాజు కుమార్, మాజీ సర్పంచ్ గోపి కృష్ణ, జావిద్,సద్దాం తదితరులు పాల్గొన్నారు.



## 19న రాధాస్వామి సత్సంగ్ ఉచిత ధ్యాన శిక్షణ శిబిరం

**నిజాంపేట్ జనవరి12 (జనం సాక్షి) :** నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో 19న నిర్వహించనున్న రాధాస్వామి సత్సంగ్ ఉచిత ధ్యాన శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, మాజీ ఎమ్మెల్యే లు భూపాల్ రెడ్డి,విజయపాల్ రెడ్డి లను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, నాయకులు సంతోష్ రెడ్డి, అంజయ్య, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 12 (జనం సాక్షి ) :** సదాశివపేట పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద అదుపుతప్పి కారు బోల్తాపడడంతో త్వరలో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. సంగారెడ్డి నుంచి మునిపల్లి వెళ్తున్న క్రమంలో సంఘటన జరగగా రాయకోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతుడు సుధాకర్ రెడ్డి గాయపడిన వారిని తన కారులో ఆస్పత్రికి తరలించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలుగగా సుధాకర్ రెడ్డి వాహనాలను రోడ్డుపై నుంచి పంపించారు. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న 5 గురుకి గాయాలయ్యాయి రాయికోడు మండలం నాగన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు సంగారెడ్డి వైపు నుంచి కంకోల్ వైపు వస్తున్న క్రమం లో ప్రమాదం జరిగింది మహాబత్పూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి సంబంధించిన కారు నంబర్ టిఎస్ 15 ఎఫ్ హెచ్2111 నంబర్ గల కారు ప్రమాదానికి గురైంది.

## హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవదళ్ అధ్యక్షుడిగా గోవిందు రమేష్ ఎన్నిక



**కోహెడ జనవరి 12:( జనంసాక్షి ):** హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షునిగా కోహెడ మండల కేంద్రానికి చెందిన గోవిందు రమేష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి చేతుల మీదుగా రమేష్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమాకానికి సహరికరించిన చేసిన రాష్ట్ర రవాణ, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు , జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జై సేవాలాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**కంగ్టి జనవరి 12 (జనం సాక్షి) :** కంగ్టి మండల్ కేంద్రం లో జై సేవాలాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నగేష్ షేట్కార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మారుతీ రెడ్డి,నగ్నత్ మాస్టర్,మాజీ ఎంపీటీసీ నెహ్రూ నాయక్ పిఎసిఎస్ డైరెక్టర్ కుపేందర్ రెడ్డి,బసప్ప కోటే, రాజు పటేల్,మాజీ సర్పంచ్ శర్ణప్ప, మాజీ సర్పంచ్ శంకర్,చెన్ బసప్ప,జీవన్, పండరి,మొగులాప్ప, పండరి ఉజీలంపాడ్,విట్టల్, ప్రకాష్ పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట జనవరి 12(జనం సాక్షి) :** యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానందాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేటలో 983-84 ఎస్ఎస్ఈ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివేకానందుని అడుగుజాడల్లో నడిచి దేశ ఔన్నత్యాన్ని పెంచాలని అన్నారు. యువతలో చైతన్యాన్ని రగిలించి, సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనుడు వివేకానందాన్ని, ఆయనని ఆదర్శంగా తీసుకొని యువత ముందడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు,పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు తోట చంద్రశేఖర్, పృథ్వీరాజ్, గందిగ రాజు, ఓదెల మాణిక్ రావు, పవన్ గౌడ్,నాయకులు పిల్లిగుండ్ల వీరేశం, మున్సిపల్ కౌన్సిలర్ లు శ్రీనివాస్, ఆకుల శివ, మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం పెంపొందుతుంది

## తహసీల్దార్ ఫర్వీన్ షేక్



**హత్నూర జనవరి 12 (జనం సాక్షి ) :** ఆటలు ఆడటం వల్ల క్రీడాకారుల్లో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందని తహసీల్దార్ ఫర్వీన్ షేక్ అన్నారు.మండల కేంద్రమైన హత్నూర క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్న హత్నూర క్రికెట్ లీగ్-3 క్రీడా పోటీలను ఆదివారం ఆమె చేతుల మీదుగా టాస్ వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఆమెకు శాలువా కప్పి సగౌరవంగా సన్మానించారు.అనంతరం పోటీలో పాల్గొనే క్రీడాకారులకు తహసీల్దార్ ఆల్ ది బెస్ట్ చెప్పి ప్రోత్సహించారు.కార్యక్రమంలో నరెందర్ తదితరులు ఉన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే




**సదాశివపేట జనవరి 12(జనం సాక్షి) :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.మండల పరిధి కోనాపూర్ గ్రామంలో ఆదివారం పట్లోళ్ల శివ నాగప్ప మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ , డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్న తనం నుండే క్రీడాల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ,ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, నందీశ్వర్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గోల ఆంజనేయులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడీల సుమిత్ర సుధీర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న ,ప్రధాన కార్యదర్శి వీరేశం, మాజీ ఎంపీటీసీలు గోపులారం సంగమేశ్వర్, అల్లం లలిత, ఫౌండేషన్ చైర్మన్ పట్లోళ్ల చంద్రశేఖర్, అధ్యక్షులు నందీశ్వర్, వైస్ చైర్మన్ మనోహర్, నాయకులు సలావుద్దీన్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయంపై భౌతిక దాడులకు దిగితే కబర్దార్

## బీఆర్ఎస్ నాయకుల మీడియా సమావేశం



**చేర్యాల, జనవరి 12 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ కార్యాలయంపై భౌతిక దాడులకు దిగితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని చేర్యాల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఆనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ పుల్లంపల్లి కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నరసయ్య, సీనియర్ నాయకుడు అంకుగారి శ్రీధర్ రెడ్డి లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన అని చెపుతూ రౌడీ పాలన కొనసాగిస్తు నల్గొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుమాలిన పని అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకుల పై అక్రమ కేసులను బనాయిస్తూ ప్రజల దృష్టిని మళ్లించడానికి కుట్ర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలపై భౌతిక దాడులకు దిగితే ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పూర్మ వెంకటరెడ్డి, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్, పెడతల ఎల్లారెడ్డి, యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, దుర్గారెడ్డి, టౌన్ సెక్రెటరీ బురగోని తిరుపతి గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, పచ్చిమడ్ల సిద్ధులు గౌడ్, పచ్చిమడ్ల మానస, ఆకుల రాజేష్ గౌడ్, బంగారుగళ్ళ కిరణ్ పాల్గొన్నారు.

# వివేకానంద విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

## అనంతరం చదరంగం పోటీలు



**రేగోడ్ జనవరి12(జనంసాక్షి) :** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని రేగోడ్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో స్వామి వివేకానంద విగ్రహ నిర్మాణానికి స్థానిక మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఆదివారం నాడు శంకుస్థాపన చేశారు.అంతకుముందు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన జీవనశైలి ఆయన ప్రవచనాలు భారత దేశ సాంస్కృతి సాంప్రదాయాలను మన దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తిగా అభివర్ణించారు.ఈ సందర్భంగా వివేకానంద విగ్రహ నిర్మాణానికి స్థానిక, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు సుమారు 60 వేల రూపాయల వరకు విరాళాలు ప్రకటించారని, వివేకానంద విగ్రహ స్థాపన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వివేకానంద విగ్రహ



వ్యవస్థాపన కమిటీ సభ్యులు ఔత్సాహికులకు చదరంగం పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి,సర్పంచులు సుంకే రమేష్,జుర్రు నర్సింలు, చదరంగం నిర్వాహకులు వడగామ మల్లికార్జున్,గంజి సుభాష్, బోయిని ఈశ్వర్ పాల్గొన్నారు.

# పండుగ పూట క్రీడా స్ఫూర్తిని చాటడం అద్వితీయం

## నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి



**శివ్వంపేట జనవరి 12 జనంసాక్షి:** ఈ రంగవల్లులను చూస్తే నా చిన్ననాటి రోజులు గుర్తుకొస్తున్నాయని, పండుగ పూట గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించుకొని క్రీడా స్ఫూర్తిని చాటడం అద్వితీయమని, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ, అయ్యగారి యాదగిరి ఆధ్వర్యంలో మహిళల కోసం ముగ్గుల పోటీలు, యువకుల కోసం వాలీబాల్ పోటీలు ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ ఆటల పోటీల ముగింపు బహుమతుల ప్రధానోత్సవానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి మండల ముఖ్య నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మాజీ జెడ్పిటిసి ఉమా లక్ష్మీకాంతం తదితర ప్రముఖులు హాజరై వాలీబాల్ ఆటల పోటీలలో, అలాగే ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు యువకులకు, నాయకులు ప్రజాప్రతినిధులు వారి స్వాహస్తాముల చేత విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా ప్రోత్సాహక బహుమతిగా మరో ఇద్దరి వృద్ధ మహిళలకు రెండేసి వేల రూపాయలు చొప్పున నగదు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజిరెడ్డి, సుహాసిని రెడ్డి, ఆంజనేయులు గౌడ్ లు మాట్లాడుతూ పట్టణీకరణ వృద్ధి చెందిన తర్వాత కూడా శభాష్ పల్లి గ్రామం నగరానికి దగ్గరలో ఉన్న కూడా రంగవల్లు పోటీలకు మహిళలు ఇంత పెద్ద సంఖ్యలో చైతన్యం చాటడం గొప్ప శుభ పరిణామం అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునే విధంగా ఈ పోటీలో నిర్వహించడం ఎంతో అభినందనీయం మన్నారు. మంచి అహ్లాదకరమైన వాతావరణంలో అయ్యగారి యాదగిరి ఈ పోటీలను నిర్వహించి మంచి గుర్తింపు పొందారని వారు అన్నారు. 130 మందిలో మొదటి రెండవ మూడవ బహుమతులు ముగ్గురికి వస్తుండొచ్చు కానీ 130 లో ఒక్కొక్క ముగ్గులు ఒక్కొక్క సృజనాత్మకమైన శక్తి దాగి ఉందని రాజిరెడ్డి ఉద్బోదించారు. అంతకుముందు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన దిమ్మెపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు వారాల గణేష్, బండారి గంగాధర్, ఆకుల నర్సింలు, వంజరి గౌరీశంకర్, బానూరి నారాగౌడ్, గడ్డమీది కృష్ణగౌడ్, అయ్యగారి యాదగిరి తూప్రాన్, చింతల లక్ష్మారెడ్డి, గడ్డం రాజు, భవన్నగారి శ్రీనివాస్, కములయ్య వెంకటేష్,ఆచారి, ప్రభులింగం, మైనార్టీ నాయకులు షేక్ అలీ, ఒర్రె మహేష్, కార్తీక్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**టేక్మాల్ జనవరి 12 జనంసాక్షి :** టేక్మాల్ మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నవ్య భారతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖులు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో ఆయన అడుగుజాడలో దేశానికి యువత మంచి మార్గాన్ని చూపెడుతుందని గ్రామానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని, ఆయాన చూపిన మార్గాల్లో నడవాలని అన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు భాస్కర్, సభ్యులు అంజయ్య, సురేష్, నాయకులు భక్తుల వీరప్ప, మాన్ కిషన్, సుధాకర్, రవి, పాపయ్య,కిషన్, గోవింద్ చారి, సత్యం, బాల్రాజ్, శేషు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడి స్ఫూర్తి... సేవా దీప్తి

## డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 12 (జనం సాక్షి ) :** మనదేశ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని, ఆధ్యాత్మిక శక్తిని, జ్ఞాన దాహాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు.. స్వామి వివేకానందుడు. ఆయన జయంతిని సంగారెడ్డి మండలంలోని ఫసల్వాది గ్రామంలో డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ పట్న మాణిక్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానందుని విగ్రహానికి పూలమాలవేసి యువజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్న మాణిక్యం మాట్లాడుతూ తన అద్భుతమైన మేధోసం పత్తితో భారతజాతికి ఎనలేని కీర్తి ప్రతిష్టలను సంతరించి పెట్టిన మహానుభావులలో ఆయన అగ్రగణ్యుడన్నారు. జనవరి 12న వివేకానంద జయంతిని భారత ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు.

స్వయంకృషి పట్టుదల. ధృడ సంకల్పం ఈ మూడు ఎంచుకున్న రంగంల్లో మనల్ని ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దుతాయని, ఒక లక్ష్యం సాధించాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. వివేకానందుడి జయంతిని ప్రతి జనవరి 12న 'జాతీయ యువజన దినోత్సవం'గా జరుపుకుంటున్నామన్నారు. యువతకు



వివేకానందుడు పూర్తిగా నిలిచాడని అన్నారు స్వామి వివేకానంద జీవించింది కేవలం 39 సంవత్సరాలే అయినా మన దేశ యువతను చైతన్యవంతులను చేశారని అన్నారు. ఉక్కు కండరాలు, ఇనుప నరాలు, వజ్ర సంకల్పం గల యువత గల మనదేశం తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని చాటిచెప్పారని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే జ్ఞానాన్ని, ఆత్మబలాన్ని పెంచుకోవాలని, పరిష్కారాలే సమస్యల ముసుగులో వస్తాయని ప్రబోధించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



## పోటాపోటీగా వాలీబాల్ టోర్నమెంట్

**కొమురవెల్లి జనం సాక్షి :** సంక్రాతి పండుగను పురస్కరించుకొని బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొమురవెల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ను రెండవ రోజు ఆదివారం వాలీబాల్ టోర్నమెంట్ పోటా పోటీగా చాలా రసవత్తరంగా కొమురవెల్లి మండల ప్రజలను ఆకట్టుకునేలా ఆడారు మొత్తం 22 టీములు పాల్గొనడం జరిగింది మొదటి బహుమతి అయినా పూర్ కు చెందిన రజనీకాంత్ టీం రెండో బహుమతి ఐనాపూర్ చెందిన ఉదయ్ టీం వాళ్లు గెలుపొందారు గెలిచినవారు ఆనంద ఉత్సాహాలతో సంతోషం వ్యక్తం చేశారు బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి మండల ప్రజలు బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు 22 టీములుగా పాల్గొన్న నా తమ్ముళ్ళకి మీరు గెలిచినా ఓడిన బాధపడకుండా వెళ్లాలి ఓటమి గెలుపుకు నాంది మళ్లీ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో ముందు ముందు కొనసాగిస్తానని మీ అందరి అండదండలు నాపై ఉండాలని అన్నారు బి ఆర్ ఆర్ ఫౌండేషన్ బొంగు రాజేందర్ రెడ్డిని కొమురవెల్లి మండల టిఆర్ఎస్ నాయకులు అభినందించారు ఈ కార్యక్రమంలో , మాజీ జడ్పీటీసీ సిద్దప్ప, మాజీ ఎంపీపీ కీర్తనకిషన్ సీనియర్ నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య,పచ్చిమడ్ల స్వామి గౌడ్,ఎర్రుపల మహేష్,గొల్లపల్లి ఆంజనేయులు,కొండ శ్రీధర్, మండలవ్యాప్తంగా 20 జట్ల వాలీబాల్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

## జోగిపేట లో మాల మహానాడు కార్యాలయం ప్రారంభం



**జోగిపేట, జనవరి12( జనం సాక్షి) :** అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో అందోల్ నియోజకవర్గ మాల మహానాడు నూతన కార్యాలయాన్ని ఆదివారం నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు మేతరి కరుణాకర్ ప్రారంభించారు. కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు పెన్డ గోపాల్, మండల అధ్యక్షులు బహుజన ప్రసాద్, జిల్లా నాయకులు అనంతయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ బేగరి యాదయ్య, సంగారెడ్డి జిల్లా మాజీ వైస్ ఎంపీపీ సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు భైండ్ల అశోక్, దశరథ్, దీనబాంధవ్, సటికే రాజు, నర్సింలు అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకుడు బేగరి నాగేష్, ప్రచార కార్యదర్శి దాసరి దుర్గయ్య, బంటు చెట్టయ్య, ప్రభుత్వ ఉద్యోగులు రాజు, రాములు, సంజీవులు, పుండరీకం, బేగరి దాసయ్య, అశోక్, వట్ పల్లి మండల అధ్యక్షులు చంటి అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్రటేరియట్ తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎన్నికైన గిరి శ్రీనివాస్ రెడ్డికి సన్మానం



**నంగునూరు జనవరి 12 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా మాజీ సైనికులు గిరి శ్రీనివాస్ రెడ్డి ని సన్మానం చేయడం జరిగింది. అలాగే తెలంగాణలో వివిధ డిపార్ట్మెంట్లలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సిద్దిపేట జిల్లా మాజీ సైనికులకు కూడా అసోసియేషన్ తరఫున సన్మానం మరియు జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ కాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి,సెక్రటరీ నీల చంద్రం , ట్రెజర్ జోజి గారు ,సీనియర్ అడ్వైజర్ వెంకటరమణ రెడ్డి ,సురేష్ రెడ్డి గారు, సొసైటీ సభ్యులు స్కైలాబ్ రెడ్డి, కవిత్పల్ రెడ్డి. పాల్గొన్నారు మాజీ సైనికుల సంక్షేమం కోసం నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్య అతిథిగా వచ్చిన గిరి శ్రీనివాస్ రెడ్డి తెలియజేయడం జరిగింది.

## కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శిస్తే పుట్టగతులు ఉండవు

### మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి శ్రీధర్ గౌడ్



**చేర్యాల, జనవరి 12 (జనంసాక్షి) :** భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి కి లేదని, కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శిస్తే పుట్టగతులు ఉండవని మాజీ ఎంపీటీసీల ఫోరం సిద్దిపేట జిల్లా కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,ఆకునూరు గ్రామ మాజీ ఎంపిటిసి సుంకరి శ్రీధర్ గౌడ్ ఫైర్ అయ్యారు. విద్యార్థి నాయకునిగా, యువజన కాంగ్రెస్ నాయకునిగా పనిచేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి అనేక ఆటుపోట్ల ను,లాఠీ దెబ్బలను తట్టుకుని, రాజకీయాలలో ఎదిగారని, చామల కిరణ్ కుమార్ రెడ్డి విద్యార్థి దశలో రాజకీయాలకు వచ్చినప్పుడు రావుల శ్రీధర్ రెడ్డి రాజకీయాలంటే ఏంటో కూడా తెలవదన్నారు. కేవలం కేటీఆర్ ,కేసీఆర్ మెప్పుకోసం శ్రీధర్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై అసమర్ధ ఆరోపణలు చేస్తే సహించేది లేదని శ్రీధర్ గౌడ్ హెచ్చరించారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో పోటీ పడడం నక్కకు నాగలోకానికి ఉన్న తేడాగా ఉందన్నారు.

## కోహెడలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**కోహెడ జనవరి 12:(జనంసాక్షి ):** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల-జయరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు జగన్ రెడ్డి , గోరిట్యాల లక్ష్మణ్, నర్సింహా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్,గాదాసు రాజేందర్, చేపూరి శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

### నంగునూరు మండల కేంద్రంలో..



**నంగునూరు జనవరి 12(జనం సాక్షి) :** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఏంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను నంగునూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్‌లు సంయుక్తంగా ప్రియాంక గాంధీ జన్మదినవేడుకలనునిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్ ,పోల్ రెడ్డి నగేష్ ,శ్రీధర్ బడే నవీన్ , వివేక్, గోపి,అజయ్, సంజీవ్ పాల్గొన్నారు

## చేర్యాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన కొమ్మూరి





**చేర్యాల, జనవరి 12 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని గుర్జకుంట, దొమ్మాట,ముస్త్యాల గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం భూమి పూజ కార్యక్రమానికి జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిందని అలాగే జనవరి 26 నుండి రైతు భరోసా రైతుల ఖాతాలోకి జమ చేస్తుందని తెలిపారు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు జీరో కరెంట్ బిల్లు, చెప్పిన హామీలను పూర్తి చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సీఎం రేవంత్ రెడ్డికి నీరాజనాలు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నల్లనాగుల శ్వేతా-వెంకన్న, జిల్లా కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి, మండల అధ్యక్షుడు కొమ్ము రవి, బందీగ రాకేష్ కృష్ణ, కర్క సంతోష్ రెడ్డి, అందె నాని బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, బైరగొని భానుగౌడ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి దుర్మార్గం

### మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 12 (జనం సాక్షి ):** భువనగిరి బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ చేసిన దాడి దుర్మార్గం... తెలంగాణ లో 3 డి పాలన లో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాలు విధ్వంసం కొనసాగుతున్నదని మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. ఒక వైపు హైడ్రా, మూసి పేర పేద ప్రజలు ఇళ్లు విధ్వంసం చేస్తుంటే, బాధితుల పక్షాన పోరాడుతున్న బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాల పై దాడులు జరుగుతున్నాయన్నారు. హింస ను ప్రేరేపించి రాష్ట్రం లో శాంతి భద్రతల సమస్యగా మార్చాలనే ట్రాప్ లో బి ఆర్ ఎస్ పడదు... మీరు ఎన్ని దాడులు చేసినా ప్రజలకు మీరు ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు పోరాడుతామన్నారు. రాజకీయ విమర్శలకు హుందాగా సమాధానం చెప్పాలని దాడులకు దిగితే ప్రజలు క్షమించరు, పార్టీ కార్యాలయం పై దాడులు చేస్తే పోలీస్ లు మౌనం వహించడం కాంగ్రెస్ నిర్బంధ పాలనకు సంకేతం , ఇందిరమ్మ రాజ్యం పేర విధ్వంసాలు, కూల్చివేతలు, ఎగవేతలు,అడిగితే అరెస్టులు, దాడులు ఈ రేస్ కేసులు, మీ దాడులకు భయపడం ప్రజాక్షేత్రంలో మీ దుర్మార్గాన్ని ఎండగడతామన్నారు.